కుంబకోణం, కాంచీపురం, కోయంబటూరు, బెంగుళూరు, బెనారస్ పట్టుచీరలకు ప్రసిద్ధి
మోహన్ సిల్క్ షాప్
గవర్నరుపేట — విజయవాడ-2

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 189

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
శరీరములోని అశక్తులను అణగద్రొక్కి మెదడును అవయవములను ఉత్తేజపరచి కలిగించును
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా — 1

విజయవాడ, బుధవారం 13-10-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 8 పైసలు

దురాక్రమణ విస్తరించి పాకిస్తాన్‌ను తృప్తిపరచాలని చూస్తే శాంతికల్ల

సమితికి స్వరణ్ సింగ్ హెచ్చరిక

భారత్ విధానం మారబోదని స్పష్టీకరణ:

పాకిస్తాన్ యుద్ధపంథానుమిడిచిపెట్టినంతకాలం ఆత్మరక్షణచర్యలు తీసికొనక తప్పదని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 :

పాకిస్తాన్ జరిపిన దురాక్రమణలను, పాకిస్తాన్‌తో శాంతియుతంగా జీవించేందుకు భారత దేశం చేసిన ప్రయత్నాలు—ఈయదార్థాలనుని స్థిరీకరించేందుకుగాను, పైగా దురాక్రమణదారును అంతర్జాతీయపరిష్కారాన్ను భారత, పాకిస్తానుల మధ్య సుస్థిరమైన శాంతి నెలకొల్పడం సాధ్యం కాదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు హెచ్చరించారు.

ప్రజల వ్యవహారాలపై సమితి జోక్యం జమ్మూ-కాశ్మీరులో ఒకసారి జరుగుతోందనీ శ్రీ స్వరణ్‌సింగ్ పై విధంగా పార్లమెంటు సభ్యులకు చెప్పారు.

ఆయన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు : "పాకిస్తాన్ హింస, దురాక్రమణలపై తమదైన చర్యలు, తరిగి 1965 సెప్టెంబర్ 15 అర్ధరాత్రివరకు కూడా నిలిపివేయడం సాధ్యమే నని సభ్యుల ఉత్తర్వుపు జారీ చేశారు.

పాకిస్తాన్ జరిపిన దురాక్రమణలను, పాకిస్తాన్‌తో శాంతియుతంగా జీవించేందుకు భారత దేశం చేసిన ప్రయత్నాలు—ఈయదార్థాలనుని స్థిరీకరించేందుకుగాను, పైగా దురాక్రమణదారును అంతర్జాతీయపరిష్కారాన్ను భారత, పాకిస్తానుల మధ్య సుస్థిరమైన శాంతి నెలకొల్పడం సాధ్యం కాదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు హెచ్చరించారు.

ప్రజల వ్యవహారాలపై సమితి జోక్యం జమ్మూ-కాశ్మీరులో ఒకసారి జరుగుతోందనీ శ్రీ స్వరణ్‌సింగ్ పై విధంగా పార్లమెంటు సభ్యులకు చెప్పారు.

ఆయన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు : "పాకిస్తాన్ హింస, దురాక్రమణలపై తమదైన చర్యలు, తరిగి 1965 సెప్టెంబర్ 15 అర్ధరాత్రివరకు కూడా నిలిపివేయడం సాధ్యమే నని సభ్యుల ఉత్తర్వుపు జారీ చేశారు.

భారతదేశంపై పాకిస్తాన్ 18 సంవత్సరాలలోను మూడు సార్లు జరిపిన దురాక్రమణలను, పాకిస్తాన్‌లో శాంతియుతంగా జీవించడానికి భారతదేశం చేసిన కృషిని శ్రీ స్వరణ్‌సింగ్ వివరిస్తూ ఇలా అన్నారు : "ఈ యదార్థాలను విస్మరించడం ద్వారాను,

(మిగతా 5 వ పేజీలో)

నాగభూమిలో పోరు విరమణ పొడిగింపు

షిల్లాంగ్, అక్టోబర్ 12—నాగభూమిలో యుద్ధ విరమణను అక్టోబర్ 15 వ తేదీ నుంచి మరొక నెల రోజులపాటు పొడిగించినట్లు నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఆ ప్రకటనలో ఇలా వున్నది. "ఎడ్రబోలాన్ తమనుపై చర్యలను, తరిగి 1965 సెప్టెంబర్ 15 అర్ధరాత్రివరకు కూడా నిలిపివేయడం సాధ్యమే నని నాగభూమి గవర్నర్ ఉత్తర్వుపు జారీ చేశారు.

ఇండోనేసియా విప్లవ నాయకుని నిర్బంధం

మధ్య జావాలో పట్టుబడినట్లు జకార్తా రేడియో వెల్లడి

సింగపూర్, అక్టోబరు 12

ఇండోనేసియాలో ఇటీవల జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన లెఫ్టినెంట్ కర్నల్ ఉన్‌టాంగ్‌ను ఇండోనేసియా సైన్యం ఎట్టకేలకు జకార్తా రేడియోలో నేడు వెల్లడించింది.

కర్నల్ ఉన్‌టాంగ్ అక్టోబర్ మాసపు తేదీ జకార్తాలో విప్లవాన్ని రేపుతూ విడుదల "సెప్టెంబర్30 ఉద్యమానికి" నాయకుడుగా ఉన్నాడు.

అనుబంధ అంతకు ముందు ఆయన అధ్యక్షుడు సుకర్నో అంగరక్షక దళంలో విధ్యుక్తంగా పని చేశారు.

తిరుగుబాటు విఫలం కావడంతో కర్నల్ ఉన్‌టాంగ్ కమ్యూనిస్టులు చెందిన సైన్యంలో చేరారు.

మధ్య జావా ఉత్తర తీరంలోగల చెంగల్ నగరంలో కర్నల్ ఉన్‌టాంగ్ ఉన్నట్టు పట్టుబడ్డాడని జకార్తా రేడియో వెల్లడించింది.

జకార్తా సైన్యానికి చెందిన ఇద్దరు మాజీ 'సైనికులు, "ప్రజల" సమాచారంలో తిరుగుబాటు నాయకుని పట్టుకొన్నట్లు రేడియో వివరించింది.

ఇండోనేసియా సైన్యానికి చెందిన సమాచార విభాగం అధిపతి బ్రిగేడియర్ జనరల్ భుస్మా మద్రాసులో ఈ విషయాలను వెల్లడించినట్లు రేడియో రాత్రిపు పేర్కొన్నది. పట్టుబడే సమయానికి, కర్నల్ ఉన్‌టాంగ్, సెమారాంగ్‌కు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నాడని తెలిపింది. సెమారాంగ్ చెంగల్‌కు 80 మైళ్ల తూర్పుగా ఉన్న పెద్ద రేవు పట్టణం.

కర్నల్ ఉన్‌టాంగ్ అనుచరులు ఇద్దరు మారు చెంగల్‌కు ఐదు మైళ్ల దూరంలో దాటి పోవడాన్ని రేడియో పేర్కొన్నది.

పాకిస్తాన్‌కు జర్మనీ విమానాల సరఫరా

నిలిపేయాలని బాన్ రాయబారికి భారత ప్రభుత్వ అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 : పాకిస్తాన్‌కు 78 జెట్‌విమానాలను సరఫరా చేయాలని బాన్ ప్రభుత్వం పంపించబోయే వాగ్దానం పునఃపరిశీలనకు ఆ విమానాలను తయారుచేసే జర్మనీ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నదని విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ పి. యన్. ధార్ నేడు భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని వెల్లడించారు.

పాకిస్తాన్‌కు సరఫరా చేయనున్నదని అనుమానిస్తున్న విమానాలు ఏ రకానికి చెందినవి అన్నదీ ఆయన వెల్లడించలేదు. ఆ విమానాలు ఎక్కడ తయారవుతున్నదీ మాత్రం తెలిపారు.

ఇటీవలి ఆయుధ విక్రయమేదీ లేదని బాన్ రాయబారి వివరించారు. ఈ విషయంపై ఒప్పందం జరగలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

పాక్ చేతాబాగా 69 అతిక్రమణలు

జమ్మూకాశ్మీర్, అక్టోబర్ 12 : వివిధ రంగాలలో పాకిస్తాన్ 69 సార్లు యుద్ధ విరమణను ఉల్లంఘించిన సంఘటనలను గురించి నేడు భారత్ జమ్మూకాశ్మీర్ ప్రధాన కార్యదర్శి బక్షీ తెలిపారు.

భారత శాసన ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి మూడు విడి లేఖలలో చేసిన ఈ ఫిర్యాదులు నేటి ఉదయం భద్రతామండలి సభ్యులకు పంపబడ్డాయి.

పాకిస్తాన్‌కు భారత్ పంపిన రెండు నిరసన పత్రాలు కూడా మండలి సభ్యులకు పంపబడ్డాయి. పుల్వామా ప్రాంతంలో పాకిస్తాన్ కూల్చివేసినందుకు, కథువాలోని భారత దౌత్య కార్యాలయ సిబ్బందిపట్ల పాక్ చూపుతున్న అనాదరవైఖరికి భారత్ తన నిరసన తెలియజేసింది.

మన సైనికుల సౌకర్యంకోసం ఢిల్లీ సిటిజన్స్ సెంట్రల్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన వంటలో ఢిల్లీ రైల్వేస్టేషన్ కాంటీన్ ఒకటి. ఈ కాంటీన్‌లో సైనికులకు ఉచితంగా అల్పాహారం ఇస్తారు, పత్రికలు ఇస్తారు. ఒక బాలిక ఒక సైనికునికి పత్రిక బహూకరించడం ఈ ఫోటోలో చూడవచ్చు.

20 రోజుల్లో 251 సార్లు యుద్ధ విరమణ ఒప్పందం అతిక్రమణ

పాకిస్తాన్‌కు భారత్ తీవ్ర హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 :

పాకిస్తాన్ 20 రోజులలో 251 సార్లు యుద్ధవిరమణ ఒప్పందాన్ని అతిక్రమించింది. పరిస్థితి చేయిదాటకుండా అతిక్రమణలను నిరోధించ వలసిందని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌ను హెచ్చరించింది.

పాకిస్తాన్ యుద్ధ విరమణ ఒప్పందాన్ని అతిక్రమించడం కొనసాగిస్తున్నందు వల్ల అది పోరాటాన్ని విస్తరింప జేయాలని అభిప్రాయం వ్యక్తమవుతున్నదని భారత్ హెచ్చరించింది.

పాకిస్తాన్ జరుపుతున్న అతిక్రమణల గురించి ప్రభుత్వం నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ పాతికమైన పాకిస్తాన్ రాయబారిని తిరిగి వెళ్ళ కోవడానికి ఈ యుద్ధం చేస్తోందని, తన ప్రజలలో పరువు నిలబెట్టుకోనేందుకు ఇలా అతిక్రమణలు జరుపుతోందని వివరించింది.

సెప్టెంబర్ 23వ తేదీ మధ్యాహ్నం 3—30 గంటలకు అమలులోకి వచ్చిన యుద్ధ విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ పాటించడం లేదని భారత ప్రభుత్వం ప్రకటించింది.

పాకిస్తాన్ ఎందుకు ఈ అతిక్రమణలను చేస్తున్నదో అంచనా వేయడం దుస్తరంకాదని పోరాటంలో విశేష నష్టం పొందడమే ఇందుకు కారణమని ప్రభుత్వ ప్రకటన వివరించింది. ఆ ప్రకటనలో ఇలా వుంది.

"1965 ఆగస్టు 5 వ తేదీనుంచి పాకిస్తాన్ భారత్ భూభాగంలోకి సాయుధ దుండగులను పంపించడం ప్రారంభించినది మొదలు, తన భూభాగంలోను, కాశ్మీర్‌ను అక్రమంగా ఆక్రమించుకున్న ప్రాంతంలోను పాకిస్తాన్ 740 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని కోల్పోయింది.

"పాకిస్తాన్ పదాతి వైమానిక దళాలకు అపార నష్టం సంభవించింది. పాకిస్తాన్ 475 టాంకులు (నాశనం కావడం లేదా పనికు స్వాధీనమైనవి) 73 యుద్ధ

(మిగతా 5 వ పేజీలో)

సుందరయ్యకు శస్త్ర చికిత్స

విజయవాడ, అక్టోబరు 12 : భారత అతివాద కమ్యూనిస్టు పార్టీ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యకు అనువ్రణిలో నేడు శస్త్ర చికిత్స జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది.

శ్రీ సుందరయ్యను పరీక్షిస్తున్న వైద్యులు పెద్ద ఆపరేషన్ చేయవలసి నిశ్చయించినట్లు తెలుస్తోంది.

రొడీషియా తిరుగుబాటు అణచివేతకు తక్షణమే చర్యలు

బ్రిటన్‌కు సమితి సర్వప్రతినిధి సభ విజ్ఞప్తి

అత్యధిక మెజారిటీతో తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 12 : రొడీషియాలో శ్వేతజాతీయుల "తిరుగుబాటు"ను అణచివేయడానికి అవసరమైన చర్యలన్నిటినీ గైకొనవలసిందిగా ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ నేడు బ్రిటన్‌ను కోరినది.

రొడీషియాలోని శ్వేతజాతీయులు తమకై తామే స్వాతంత్ర్యాన్ని ప్రకటించుటద్వారా ఏర్పడే ప్రభుత్వాన్ని గుర్తించబోమని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు ఆర్థర్ గోల్డ్‌బర్గ్ హెచ్చరిక చేశారు.

ఈ విజ్ఞప్తికి అనుకూలంగా 107 వోట్లు, వ్యతిరేకంగా రెండువోట్లూ వచ్చాయి.

ధర్మకర్తృత్వ సంఘం విజ్ఞప్తి

దక్షిణ రొడీషియాలోని అల్పసంఖ్యాకులైన శ్వేతజాతీయులకు చెందిన ప్రభుత్వం ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించకుండా నిరోధించడానికి సకల చర్యలను తీసుకోవలసిందిగా ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం నిన్న బ్రిటన్‌ను కోరింది.

ధర్మకర్తృత్వ సంఘం, పై విజ్ఞప్తి ఉన్న ఒక తీర్మానాన్ని అత్యధిక మెజారిటీతో ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 93 వోట్లు, వ్యతిరేకంగా రెండు వోట్లు వచ్చాయి. బ్రిటన్ మాత్రం వోటింగ్‌లో పాల్గొనలేదు.

భారత ప్రతినిధి శ్రీ ఎ. బి. పంత్, ఈ తీర్మానంపై మాట్లాడుతూ, తీర్మానాన్ని ఆమోదించినంత మాత్రాన సమస్య పరిష్కారం కాజాలదని, అక్కడ పోరాటం సంభవించవచ్చునని అన్నారు.

సంఘర్షణ సమస్య సంభవించినట్లయితే, స్వాతంత్ర్యం కోసం పోరాడే ప్రజలకు సహాయం నందడానికి భారత ప్రభుత్వం ముందుకు రాగలదని ఆయన తెలిపారు.

దక్షిణ రొడీషియాలోని శ్వేత జాతీయులు అనుసరిస్తున్న తిరుగుబాటు ధోరణిని అణచివేయడానికి బలప్రయోగం చేయాలని తీర్మానంలో స్పష్టంగా పేర్కొనకపోవడం వల్ల భారత ప్రతినిధి వర్గం అసంతృప్తి చెందుతున్నదని ఆయన అన్నారు.

బ్రిటిష్ నాయకులలో స్మిత్ తుది క్షణం చర్చలు

లండన్, అక్టోబర్ 12 : రొడీషియా ప్రధాన మంత్రి శ్రీ ఇయాన్ స్మిత్ నిన్న చివరి క్షణం వరకు బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తోను, అర్థశాస్త్రవేత్తలతోను, కామన్వెల్త్ మంత్రి శ్రీ బాయ్‌లేతోను 40 నిముషాలు చర్చ చేశారు జరిపారు.

మహాసంప్రదింపుల శ్రీ స్మిత్ విలేకరులతో మాట్లాడుతూ ఇలా

(మిగతా 3 వ పేజీలో)

జమ్మూ-కాశ్మీర్ రంగంలో 11 మంది పాక్ దుండగుల వధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 : జమ్మూ కాశ్మీర్‌లో అక్టోబర్ తొమ్మిదవ, ఐదవ తేదీలలో, ఐదారుగురు పాకిస్తానీ సాయుధ అతిక్రమణదారులు పథంపబడ్డారు.

అతిక్రమణదారులలో ఒకరిని ఘర్షణలో మరణించినట్లు తెలిపారు.

ఈ సంఘర్షణలో మన సేనలకు ఎక్కువ సంఖ్యలో ఆయుధ సామగ్రి, మందుగుండు వస్తువులు దొరికినవి. దొరికిన ఆయుధాలలో ఏడు రైఫిళ్ళు, ఏడు స్టెన్‌గన్‌లు, 8 తుపాకులు, ఒక రేడియో మరియు పేలుడు పదార్థాలు వున్నాయి.

అక్టోబర్ పదిహేడు నౌషారా సెక్టరు వద్ద తిరిగి ప్రాంతంలో అనగా కిషన్ గంగాకు పశ్చిమదిశలో శత్రువు అడపాదడపా 88 మి. మి. శతఘ్నులతోను, మధ్యరకం మరతుపాకులతోను కాల్పులు చేస్తూ వచ్చాడు. ఆదేరోజున శత్రువు టిత్వాల్‌కు నైరుతిదిశకు ఏరంగాపున్న ప్రాంతంలో కాల్పులు అడపా తడపా చేశాడు.

యూరీరంగంలో యూరీకి నైరుతి దిక్కుగాగల ప్రాంతంలోగల మన దళాలపై శత్రువు కాల్పులు చేశాడు.

ఈ కాల్పులకు మనసేన జవాబు యిచ్చింది. ఫలితంగా ఒక పాక్ సైనికుడు మరణించాడు. పూంచీకు నైరుతిగా 4 మైళ్ళ దూరంలోగా యూరీ రంగంలో శత్రువు తన బలాలను కట్టుదిట్టం చేసుకుంటున్నాడు.



ఆస్ట్రేలియా, బెల్జియం, ఫ్రాన్సు, జర్మనీ బర్మా, ఇరాన్, ఇటలీ, జపాన్, లక్సెంబర్గ్, నార్వే, పాకిస్థాన్, పోర్చుగీసు, స్పెయిన్, సిరియా, టర్కీ, యుగోస్లావియా, అమెరికా, వియత్నాం, పశ్చిమ జర్మనీ దేశాలకు చెందిన 8 వ తేదీ పండగలోగల అధికారులు, అందరూ, సభ్యులు, మరియు లోపలగల మన పైలాట్ స్థానాలను నిలబెట్టుటకు. ఈ సంఘం ఒక అధ్యక్షుడితో ప్రారంభంలో 'స్టాండ్' ఎలాగ నిర్వహించబడుతున్నదో ఆ పత్రికలో చూడవచ్చును.

GT. (P) 632 TL Greens' Advtg.

క్రీడారంగం

జబల్‌పూర్‌లో అంతర్‌రాష్ట్ర బ్యాడ్మింటన్ పోటీలు

మొదటిరోజున మధ్యప్రదేశ్‌కు పూర్తిగా విజయం

జబల్‌పూర్, అక్టోబర్ 12—పశ్చిమ మండలం అంతర్—రాష్ట్ర బ్యాడ్మింటన్ పోటీలు నిన్న ఇక్కడ ప్రారంభమైనాయి. నిన్న మధ్యప్రదేశ్, గుజరాత్ జట్లు పోటీలో పాల్గొన్నాయి. అన్ని వ్యూహాలలోను మధ్యప్రదేశ్ గెలుపొందింది.

రహమ్ తుల్లా కప్ కోసం పురుషుల మధ్య జరిగిన పోటీలో ఫిరోజ్ చౌధురి (ఎం.పి.), ఎస్. బి. దండేకర్ (గుజరాత్)ను 15—6, 15—5 పాయింట్లతో వోడించాడు.

డబుల్స్‌లో ఆశోక్ ధండే, పి. డి. తతివాలీలు కలసి గుజరాత్‌కు చెందిన కుమార్ పటేల్, వాగీబకోరీవాలను 15—7, 15-9 పాయింట్లలో వోడించారు.

స్త్రీల సింగిల్స్‌లో ఆశా ప్రధాన (ఎం.పి.) వీరాభట్ (గుజరాత్) పై గెలుపొందింది. సరోజిని పట్వర్ధన్ (ఎం. పి.) కె. వేద్కర్ (గుజరాత్)ను వోడించింది.

అంతర్ మండల టెన్నిస్ పోటీలు: స్థల నిర్ణయానికి ఆస్ట్రేలియాకు విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబర్ 12—భారత్, స్పెయిన్‌ల మధ్య వచ్చే నెల 12, 13, 14 తేదీలలో జరిగే డేవిస్ కప్ అంతర్ మండల టెన్నిస్ పోటీలు ఎక్కడ నిర్వహించబడేదీ నిర్ణయించవలసిందిగా, పోటీ నిర్వహణ దారులయిన ఆస్ట్రేలియా లాన్ టెన్నిస్ సంఘాన్ని భారత్ లాన్ టెన్నిస్ సంఘం అభ్యర్థించింది.

ఈ పోటీలు కలకత్తాలో జరగాలని భారత్ సంఘం మొదట సూచించింది. అయితే భారత ఉప ఖండంలోని ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా కలకత్తాలో నిర్వహణకు స్పెయిన్ అంగీకరించలేదు. కాగా బార్సిలోనాలో జరగాలని వారు ప్రతిపాదించారు.

అందుచేత నిర్వాహకులే ఒక స్థలాన్ని నిర్ణయించాలని దానికి తాము కట్టుబడివుండగలమని భారత్ లాన్ టెన్నిస్ సంఘం కార్యదర్శి సుమంత్ మిశ్రా ఒక లేఖలో ఆస్ట్రేలియాను కోరారు.

పరుగుపందెంలో జపాన్ అటగాని విజయం

టోక్యో, అక్టోబర్ 11 : దక్షిణ జపాన్‌లోని ఫుక్వోకాలో జరిగిన అసాహి అంతర్జాతీయ వరుగు పందెంలో 26.6 మైళ్ళ రేసులో జపాన్‌కు చెందిన ఫిడేకీ హిరోషిమా ప్రథముడుగాను, తాయాలుకే నకాహో, కుట్సుహారాలు అనే మరి ఇద్దరు జపానీయులు, ద్వితీయ, తృతీయ స్థానాలలోను వచ్చారు.

ఆస్ట్రేలియాకు చెందిన రాన్‌క్లార్క్, హంగరీకి చెందిన జోసెఫ్ నూలోలో సహా 37 మంది ఆట గాండ్రు ఈ పందెంలో పాల్గొన్నారు.

హిరోషియా 26.6 మైళ్ళ దూరాన్ని 2 గంటల 18 నిముషాల 35.8 సెకన్లలో అధిగమించాడు.

శ్రీ సంజీవయ్య ఆంధ్ర పర్యటన

ఈ నెల 16 నుంచి 21 వరకు

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12—కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ఈ నెల 16 నుంచి 21 వరకు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారు.

ఢిల్లీనుంచి విమానంలో 15 వ తేదీన బయలుదేరి మద్రాసు వస్తారు. ఆ మరునాడు గుంతి, 17వ అనంతపురం, 18 న కల్యాణదుర్గం, తిమ్మాపురం, 19 న కర్నూలు, 20 న సికింద్రాబాదు వెడతారు. మరునాడు నిజామాబాదులో మద్రాసు వెళ్ళి, అక్కడినుంచి అదే రోజున ఢిల్లీ చేరతారు.

వివాహం

హైదరాబాదు, అక్టోబర్ 11 : డాక్టర్ పి. తిరుమలరావుగారు తమ జ్యేష్ఠ పుత్రిక వి.సా. స్వరాజ్యలక్ష్మిని కాకినాడ వాస్తవ్యులు డాక్టర్ కస్తూరి వెంకటపతి గారి ద్వితీయ పుత్రుడు డాక్టర్ వెంకట్రామయ్యకు ఇచ్చి నిన్న బాలాజీ భవన్‌లో వైభవంగా వివాహం చేశారు సాయంత్రం లేడీ హైదరీ క్లబ్‌లో విందు చేశారు ఈ వివాహానికి ముఖ్య అతిథి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వై శివరామప్రసాద్ మరియు అధికారులు ఆనధికారులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు

విజయవాడ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మొన్న ఆదివారంనాడు శ్రీ నీలం సంజీవరెడ్డి చిత్రపటాన్ని కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, శ్రీ బ్రహ్మానందరెడ్డి చిత్రపటాన్ని లర్నికసుంత్రి శ్రీ చెన్నారెడ్డి ఆవిష్కరించారు.

రాష్ట్ర వార్తలు

సైనిక దళాలకు అభ్యర్థుల ఎన్నిక

గుంటూరు, అక్టోబరు 7: దేహ దార్ఢ్యం కలిగి స్వచ్ఛందంగా సైన్యంలో చేరగోరు స్వచ్ఛంద సేవకులు ఏ రోజుకైనా సరే ఉదయం 7.30 గంటలకు సికింద్రాబాద్ 219 క్లబ్ రోడ్డులో గల రిక్రూటింగ్ ఆఫీసరేను స్వయంగా కలుసుకోవచ్చును. విద్య తీలాన్ని వివరించే బరిజినల్ సర్టిఫికేట్లు తీసుకుని హాజరు కావాలి.

ఈ దిగువ ఉద్యోగాలకు ఈ క్రింద పేర్కొన్న శారీరక, విద్యా ప్రమాణాలు కలిగి ఉండాలి.

గుమాస్తా ఉద్యోగాలకు 17, 27 సంవత్సరాల మధ్య వయస్కులై ఎస్. ఎస్. ఎల్. సి. లేదా హెచ్. ఎస్. సి. లో కృతార్థులు కావాలి. ఎత్తు 5 అడుగుల 2 అంగుళాలు. బరువు 110 పౌనులు, ఛాతి30—32 అంగుళాలు ఉండాలి.

టెక్నీషియన్ (మెట్రిక్యులేట్స్) ఉద్యోగాలు వయస్సు 17 నుంచి 24 ఏండ్లు. ఎస్. ఎస్. ఎల్. సి. లేదా హెచ్. ఎస్. సి. లో కృతార్థులు కావాలి. ఎత్తు 5 అడుగుల 4 అంగుళములు, బరువు 115 పౌనులు ఛాతి 31—33 అంగుళములు ఉండాలి.

టెక్నీషియన్‌లు (నాన్— మెట్రిక్యులేట్స్) వయస్సు 17 నుంచి 21 ఏండ్లు. విద్య: 9 వ తరగతి అంతకు పైన. శారీరక ప్రమాణాలు పై వారివలెనే ఉండాలి.

పదాలదారం, పయోనీర్స్, అప్పరాస్యులై 17 నుంచి 21 ఏండ్ల వయస్కులై ఉండాలి శారీరక ప్రమాణాలు టెక్నీషియన్‌ల వలెనే ఉండాలి

స్వీపర్లు, చాకలి, వంటపనివారు వయస్సు 17 నుంచి 35 ఏండ్లు వృత్తిలో ప్రావీణ్యం ఉండాలి విద్యార్హత లేదు ఎత్తు 5 అడుగుల 3 అంగుళాలు బరువు 110 పౌనులు ఛాతి 30—32 అంగుళములు ఉండాలి

ధరల స్థిరీకరణకు వర్తకుల తోడ్పాటు

కాకినాడ సభలో ప్రముఖుల సూచన

కాకినాడ, అక్టోబర్ 8 : తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజా వి. వి. కృష్ణంరాజు (ఎం. ఎల్. ఏ), అధ్యక్షత క్రింద నేటి 3వ తేదీన వైశ్యయువజన సంఘ హాలులో కాకినాడ వర్తకుల సభ జరిగింది. అహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పుట్టా వెంకటరమణ జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి పత్రము సమర్పించారు.

అధ్యక్షుల ప్రసంగంలో ప్రభుత్వం, రైతులు, వర్తకులు, వినిమయ దారులు సహకరించి పని చేసిన నాడు ధరల నదుపులో పెట్టుటకు వీలుండునని అన్నారు. యుద్ధరంగంలో వీర జవానుల ప్రశంసించి జోహారు అర్పించారు. దేశక్షేమం దృష్ట్యా వ్యాపారం చెయ్యవలసిందిగా వర్తకులను హెచ్చరించారు.

చిల్లర వర్తకుల సంఘం కార్యదర్శి శ్రీ సుబ్బారావు మరొక విజ్ఞప్తి పత్రాన్ని కలెక్టరుకు అందజేసి వారి సాధక బాధకాలను వెలువరించారు.

తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఎమ్. అసదుల్లా, సంయుక్త, శ్రీయుతులు దరబు భాస్కరరావు, పైందా వెంకట నారాయణ, రేమెళ్ల తిరుపతిరావు, ఒచ్చసనా నరాయణ, శ్రీ డి వి ప్రసాదరావు, బి ఎ యస్ పాత్రుడుగార్లు దేశ పరిస్థితి ఎమిక్కిరిచి ప్రభుత్వంతో అందరు సహకరించి ధరల స్థిరీకరణకు తోడ్పడాలని హెచ్చరించారు (స్వ. వి)

తూర్పు గోదావరిలో గాంధి తత్వప్రచారం

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

కాకినాడ, అక్టోబర్ 8 తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రాజా ఎల్లారాయ వెంకట్రకృష్ణంరాజు (ఎం ఎల్ ఏ) శ్రీ మంతెన వెంకట సూర్యనారాయణ, (ఎం. ఎల్. ఏ, ఛీఫ్ ఎస్), శ్రీ కోనూరి కృష్ణంరాజు, జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు, శ్రీ వైనాల శ్వేశ్వరరావు, (ఎం. ఎల్. ఏ) జిల్లా కాంగ్రెసు కార్యదర్శి గాంధిజయంతి సందర్భమున 2వ తేదీన బొబ్బిల్లంక, పేరవరం, కొత్తపేట గ్రామాలలో పాదయాత్ర సలిపి సభలలో సూత్రధారులై పాల్గొని, గాంధిగారి ఆశయాలను, ఖాదీ సమితివారి కార్యక్రమమును ప్రబోధము చేసి ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ప్రజల విధుల గురించి, ఆపోత్పత్తి పెంచడం ద్వారాను, పొదుపు ఉద్యమం ద్వారాను, ప్రభుత్వ రక్షణ కార్యక్రమాలలో సహకరించడం ద్వారాను వారి కర్తవ్యమును నెరవేర్చవలసిదిగా ప్రజలను హెచ్చరించారు.

కొత్తపేటలో గాంధిగారి సమాధులో పెద్ద పూజేగింపు, జపించిన గాయి. శ్రీయుతులు ఎస్.జి.సి.సి.కృష్ణంరాజు, పెమ్మెర్ల సత్యనారాయణరావు, కంటుకూరి సూర్యనారాయణ, వైనాల శ్వేశ్వరరావు, దెందులూరి వీరభద్రం, ముత్యాల సుబ్బారాయుడు, మద్దుగంటి శ్రీరామమూర్తిగార్లు గాంధి గారి శాంతి సందేశాన్ని అనుసరించవలసినదిగాను, నిర్మాణ కార్యక్రమములో శ్రద్ధ వహించవలసినదిగాను, ఆపోరాభివృద్ధికి తోడ్పడవలసినదిగాను విజ్ఞప్తి చేశారు.

2వ తేదీని పలివెలలోనూ, వాడపాలెంలోనూ గాంధిజయంతి సంబర్భమున జరిగిన సభలలో పైనారు పేర్కొన్నారు. (స్వ. వి)

తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ విద్యార్థి గృహం వార్షికోత్సవం

విజయవాడ, అక్టోబరు 8 : శ్రీయుత తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ విద్యార్థి గృహం స్థాపన దినోత్సవం యీ సాయంకాలం విద్యార్థి గృహం ఆవరణలో అట్టహాసంతంగా జరిగింది.

శ్రీ అక్కిరాజు అక్కిరాజు పంతులు అధ్యక్షత వహించి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలలో నిర్వహించిన ప్రావీణ్యపరీక్షలను ఆవిష్కరించారు. శ్రీయుతులు కె. శంకరరావు, డా. యేగిరిరావు ప్రభృతులు గత 19 సంవత్సరాలుగా యీ విద్యార్థి గృహం సాధించిన విశేషాలను వివరించారు.

శ్రీ కె. రాజశేఖరం పంతులు సమర్పణ చేశారు. అల్పాహారమిచ్చి జరిగింది.

రాజమండ్రిలో నాటక పోటీలు

డిసెంబర్‌లో నిర్వహించేందుకు లలిత కళాసమితి నిర్ణయం

రాజమండ్రి, అక్టోబర్ 4 : స్థానిక లలిత కళాసమితి కార్యవర్గ సమావేశం సెప్టెంబర్ 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక ఆరోగ్య మహాలక్ష్మి నివాస్ లక్ష్మీపతి గారి తన్నీరు బుల్లయ్య అధ్యక్షతను జరిగింది.

1965 డిసెంబరు 15వ తేదీ నుండి సంక్రాంతి నాటక పోటీలు జరుపుటకు, గతంలో జరిగిన నాటక, నాటిక, ప్రత్యేక నాటిక పోటీలతో బాటు యీసారి మూకాభినయం, ఉత్తమ ప్రేక్షక పోటీలు, ఫొటోగ్రాఫిక్ అండ్ ఆర్టు ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించుటకు తీర్మానించారు.

యీ సంవత్సరం పోటీలలో దేశభక్తి పూరితమైన ఉత్తమ నాటక రచనకు ప్రత్యేక బహుమతి ఇచ్చుటకు, ప్రత్యేక నాటికగా శ్రీ గొల్లపూడి మారుతీరావు వ్రాసిన "నిజం నిద్రపోయింది" నిర్ణయించడమైనది.

ఉత్తమ నాటక ప్రదర్శనమునకు 2516 రూపాయలు విలువగల నికేలన్ ఎంబ్లమ్ రోలింగ్‌తో బాటు 516 రూపాయలు నగదు బహుమతి, శాశ్వత బహుమతి, నాటికకు, ప్రత్యేక నాటికకు 116 రూపాయలు నగదు బహుమతులతోబాటు రోలింగు, శాశ్వత బహుమతులు ఇవ్వబడతాయి. ఇగాక గదలో ఎకైనే విభిన్న అంశములకు బహుమతులు ఇస్తారు.

నాటకమునకు రు. 15 —, నాటికకు రు. 10 —, ప్రత్యేక నాటికకు రు.10— ప్రవేశ రుసుంలో దరఖాస్తు ఫారములు అక్టోబర్ 30వ తేదీ నాటికి కార్యదర్శికి అందులాగున స్వయముగా గాని పోస్టు ద్వారా గాని పంపవలెను

నవంబరు 5వ తేదీ నుండి ఖర్గపూర్, నిశాఖపట్టణము మరియు విజయవాడ ప్రాంతములకు పరిశీలన ప్రారంభించబడును

దరఖాస్తు ఫారములు, ఇతర వివరములకు శ్రీ కొండల్లి భాగ్యారావు, కార్యదర్శి, లలితకళానికేతన్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లాకు వ్రాసి తెలుసుకోనవచ్చును

తెనాలి వస్త్ర దుకాణ గుమాస్తా సంఘం భవన నిర్మాణం

తెనాలి, అక్టోబర్ 11 ఇటీవల బ్రిటిష్ స్థానిక డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెనాలి వస్త్రవ్యాపారుల సంఘంవారు క్లాత్‌మెర్చంట్స్ ఎంప్లాయీస్ యూనియన్‌వారికి 1,116 రూపాయలు చెక్కురూపంలో విరాళ మిచ్చారు. యూనియన్ భవన నిర్మాణానికి సభలో రెండు వేల రూపాయలు విరాళములు ఇచ్చారు. శ్రీ నందిపాటి వెంకట నారాయణ సభను ప్రారంభించారు.

సర్వశ్రీ భూమిశెట్టి సీతారామయ్య, మూడుపాటి కోటేశ్వరరావు, తవ్వా శ్రీరాములు, కె. రాజయ్య, గొల్లపూడి సత్యనారాయణ, నేర్లి సత్యనారాయణ, కోళ్లపూడి బాలాజీరావు గారలు ప్రసంగించారు.

ప్రథమంలో క్లాత్‌మెర్చంట్స్ ఎంప్లాయీస్ యూనియన్‌వారు చేసిన వస్త్రవ్యాపార సంఘం వారికి సన్మానపత్రం సమర్పిస్తూ, తమ తీరాలు వెలువరించి, సహకార స్పిర్టు ద్వారా అభివృద్ధిదాయకాలు సరఫరా చేయాలని కోరారు. బిల్లు పౌరసరఫరా అధికారి శ్రీ డి. మునిస్వామి కూడా ప్రసంగించారు. శ్రీ చుండూరు సాంబశివరావు (కార్యదర్శి) వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

రాజోలు పురమందిరం వార్షికోత్సవం

రాజోలు, అక్టోబర్ 6 : స్థానిక శ్రీ పీరభాను పురమందిరం 43వ వార్షికోత్సవము నిలుయదనమినాడు వైభవముగా జరిగినది. రక్షణనిధికి గాను రూ 116 సమర్పించబడినది. ఈ అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వమునకు సర్వ విధముల బలపరుచుటకు నిర్ణయించారు. పుస్తకవిరుల సంస్మరణార్థము 3 నిముషాల మౌనమును పాటించి ఆవగాడ సంతాపమును, సానుభూతిని వెల్లడించిరి. సూచన కార్యక్రమాన్ని యెన్నుకున్నారు. అభ్యర్థులు శ్రీ దారపు రెడ్డి వెంకన్న, కార్యదర్శి శ్రీ బిక్కిన తెరపన్న, శ్రీయుతులు నున్న సుబ్బారావు, దారపురెడ్డి వెంకట్రామయ్య, శిష్ట్ల వెంకటరామశాస్త్రి (కార్య నిర్వాహక సభ్యులు). (స్వ. వి)

సభలు - సమావేశాలు

గుంటూరు జిల్లా గ్రామాధ్యక్షుల సంఘం కార్యనిర్వాహకవర్గం సమావేశం అక్టోబర్ 13వ తేదీ సాయంత్రం 1 గంటకు పీఠాలో జరుగనుంది.

దీపావళికి అదనంగా 1 కిలో చక్కెర

సహకార స్టోర్సు శాఖల ద్వారా ప్రజలకు మంచి రకం బియ్యం సప్లయి: సబ్ కలెక్టర్ ప్రకటన

విజయవాడ, అక్టోబరు 12 : దీపావళి పండుగను ప్రజలు మధుర తరంగా అనుభవించుటానికి పండదార కార్డు పున్న ప్రతి వారికి మరో కిలో పంచదార అదనంగా యివ్వటానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల రెండో వారంలో 17, 18వ తేదీలప్రాంతంలో యీ కోటా విడుదల చేయబడుతుంది. ఈ విధంగా కార్డులున్న వారికి అదనంగా పంచదార యివ్వటానికి 500 టన్నుల పంచదార కావల్సి వస్తుందని యీ ఉదయం సబ్‌కలెక్టర్ ఆఫీసులో జరిగిన పత్రికా సమావేశంలో సబ్ కలెక్టర్ శ్రీ అప్పారావు ప్రకటించారు.

నిర్ధారణగల, యింకా చక్కెర అదాయం వచ్చే ప్రజలకు మంచిరకం బియ్యం అందజేయటానికి ఒక కొత్త పథకం తయారు చేయబడింది. ఈ పథకం గురించి సబ్ కలెక్టరు విజయవాడ సిటీ మునిసిపల్ రాష్ట్ర సహకార సెంట్రల్ స్టోర్సు అధికారులతో సంప్రదించారు. ఈ పథకం ప్రకారం స్టోర్సువారు ప్రస్తుతం రేషనింగు ఇవి శాఖలు కాక మరో 20 శాఖలు ఏర్పాటు చేస్తారు. అప్పుడు ప్రతి వార్డులోను ఒక శాఖ ఏర్పాటుకలుగుతుంది. ఆ శాఖ కేంద్రంలో స్టోర్సు సభ్యులైనా కాకపోయినా ప్రతి వారికి 5 కిలోలు మన్నిక కాకుండా బియ్యం కంట్రోలు ధరకు అమ్మబడుతుంది. ప్రయోగాత్మక పద్ధతిలో దగ్గర అన్ని రకాల బియ్యం ప్రస్తుతం 16,880 క్వింటాళ్ళు స్టాకు ఉన్నాయని ఈ విధంగా ప్రయోగాత్మక రంగం, సహకార రంగంలో కూడా ప్రజలందరికీ సేవ చేయ కల్పుతాయని సబ్ కలెక్టరు వివరించారు. ధర వివరాలు యీ రెండూ కూడా సభ్యులకే కాక వినియోగదార్లందరికీ అనుకూలంగా సహకార రంగంలో అమలుచేయుటకు యీపథకం ఉద్దేశించబడ్డాయన్నారు.

అవసరమైనంత ఋణం రైతులకు లభించటంలేదు

అధికోత్పత్తి కొనసాగటానికి యిదే కారణమని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 11: ప్రతి సంవత్సరమూ రైతులకు అవసరమైన 200 కోట్ల రూపాయల ఋణాలలోనూ కేవలం అయిదో వంతు మాత్రమే వారికి లభిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నందరెడ్డి అన్నారు

పీకింగరాబాద్‌లోని యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రంలో రైతులకు ఋణ సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు

దీర్ఘకాలిక ఋణాల సంగతి అటుంచి స్వల్పకాల మధ్యకాల ఋణాల విషయంలో కూడా రైతులకు తగినంత సౌకర్యాలు లభించటం లేదు తగిన సమయంలో రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయం చేయగలిగితే రైతులు అధికంగా ఉత్పత్తి చేయగలరు కర్వారా దేశంలో అధికోత్పత్తి సాధ్యం అవుతుంది

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ దారులందరూ తాము ప్రత్యేకంగా గర్వపడుతున్నట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఉపయోగించటంలో ఆంధ్ర రైతులు ఎప్పుడూ ముందంజ వేస్తూనే ఉన్నారు.

ఆధునిక పద్ధతులను వ్యవసాయదారులు వినియోగించుకొనేటట్లు పోషించటంలో ప్రభుత్వం సహకరిస్తే సమస్యకాదు. దీని వలననే అధికోత్పత్తి సాధింపబడటం లేదు.

రైతులకు అవసరమైన ఋణ సౌకర్యాలు చర్చించేటందుకై అన్ని వర్గాల వారిని తమ తీరాలలో సమావేశపర్చగలమని ముఖ్యమంత్రి వెల్లడించారు.

విదేశాలనుండి ధాన్యాల దిగుమతుల విషయమై ముఖ్యమంత్రి ప్రస్తావించి యితరులపై నిరంతరం ఆధారపడి ఉండటం ఏ దేశానికయినా మంచిది కాదని అన్నారు. రాగల మూడు సంవత్సరాలలోగా దేశంలో స్వయం సమృద్ధి సాధించాలి. దేశరక్షణలో యున్నందున ప్రభుత్వానికి విశేషంగా లభిస్తున్న ప్రజా సహకారాన్ని ఆధారంగా తీసుకుని స్వయం పోషకత్వంతో మనం ముందుకు పోవాలి.

ఎగుమతులను అధికం చేసి అవసరమైన దిగుమతులనే చేసుకోవాలనేటి ప్రభుత్వం యిప్పుడు అనుసరించదగు విధానం. రాగల సంవత్సరాలలో మన స్వశక్తి పైనే ఆధారపడక తప్పదు.

ద్రవ్యోల్బణం అరికట్టటానికి, అధికంగా నోట్లు వేయకుండా ఉండటానికి పన్నుల ముత్తాలు పొదుపు ఉద్యమాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం విజ్ఞప్తి యిచ్చింది. గ్రామీణ ప్రాంతాలలో 50 రూపాయలకు పైగా ఇస్తున్న కట్టే చిన్నతరహా పొదుపు మొత్తాలను పెట్టుబడి పెట్టమని ప్రభుత్వం కోరగలదు.

అత్యవసర పరిస్థితులలో దేశంలో వెల్లివిరిసిన సమైక్యత ఐకమత్యం భవిష్యత్తుపై విశ్వాసం కలిగించాయి అని ముఖ్యమంత్రి అన్నారు.

పిఠాపురం, అక్టోబరు 10: 11 వ లారీయిని గవర్నరు పేటలోని అరిండేలు కృతంలో పాల్గొనెడువారు వారో అమ్మవారి కేంద్రం ప్రారంభం చేస్తున్నారు. నెం 1 టవునులో బ్రాహ్మణవీధిలో జమ్ముబొడ్డి బిల్డింగులో 12 వ లారీయిని మరో పాల అమ్మవారి కేంద్రం ప్రారంభిస్తున్నారు.

వర్ధమాన దేశాల ఆర్థిక యిబ్బందులు

తొలగించేందుకు సమితి ఆర్థిక సంఘం శ్రద్ధ వహించాలని భారత్ విజ్ఞప్తి

సమితి, అక్టోబర్ 12 :

వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక యిబ్బందులను తొలగించేందుకు శ్రద్ధ వహించవలసిందని ఐక్యరాజ్య సమితి ఆర్థిక సంఘానికి భారత దేశం నిన్న విజ్ఞప్తి చేసింది

భారత ప్రతినిధి శ్రీ ఎన్. జి. రామచంద్రన్ సమితి సర్వ ప్రతినిధి సభ రెండవ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. ఈ ఇబ్బందులన్నింటిని పరిష్కరించవలసిన అవసరం కోసం జరిగే ఏ యత్నంలోనైనా ఈ ఇబ్బందుల పరిష్కారాన్ని గుర్తించడం ముఖ్యమనిఅన్నారు.

ఐక్యరాజ్యసమితి వాణిజ్య సంస్థ ఏర్పాటు పై జరిగిన జెనీవా సభ గురించి శ్రీరామచంద్రన్ ప్రస్తావించి ఆ సంస్థ ఏర్పాటు ప్రారంభ చర్య మాత్రమేనని, ఆ మహాసభ పీఠాలు ఇంకా అమలు జరగలేదని అన్నారు.

వ్యవస్థ యింత్రాంగం ఏర్పాటు చేయడం కొంత ప్రగతి సాధించిన విషయం నిస్సందేహమని, అయితే సంపన్న దేశాలు అవసరమైన పాలిటు ఇవ్వడానికి సమ్మతిని, సంసిద్ధతను తెలపడంపై జెనీవా సభ సిఫారుసులు అమలు జరపడం ఆధారపడి వుంటుందని శ్రీ రామచంద్రన్ వివరించారు. 1962—63 లో వస్తువుల ధరలు పెరిగాయని ఇప్పుడు తగ్గుముఖం పడుతున్నాయని ఆయన అన్నారు. వర్ధమాన దేశాలలో ఉత్పత్తి అయిన వస్తువుల దిగుమతులపై ఇంకా పెక్కు సంపన్న దేశాలతో ఆంక్షలు వున్నాయని, అయన చెప్పారు.

ప్రాధాన్యతలను నిర్ణయించే ప్రత్యేక సంఘం, సంపన్న దేశాలు అనుసరిస్తున్న విధానం వల్ల, చెప్పుకోతగిన అభివృద్ధి సాధించలేకపోయిందని శ్రీ రామచంద్రన్ పేర్కొన్నారు. సంపన్న దేశాలు తమ మధ్య వ్యాపారానికి కొత్త ప్రాధాన్యత ఏర్పాట్లు చేసుకుంటున్నాయని ఆయన వివరించారు.

దక్షిణాఫ్రికాను సమితి నుంచి బహిష్కరించాలి

నైజర్ ప్రతినిధి సూచన

సమితి, (న్యూయార్క్), అక్టోబర్12— దక్షిణాఫ్రికాను ఐక్యరాజ్యసమితినుంచి బహిష్కరించాలని నైజర్ నిన్న కోరింది. ఘనతిలో కమ్యూనిస్టు చైనా ప్రవేశాన్ని కూడా నైజర్ ప్రతిఘటించింది.

సమితి సర్వ ప్రతినిధి సభలో నైజర్ విదేశాంగ మంత్రి శ్రీ అడమామయాకో నిన్న ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న అనాగరిక, జాతి వివక్ష విధానం విరిసిస్తూ ఐక్యరాజ్యసమితి తీర్మానాలు చేయడంవల్ల ప్రయోజనంలేదని, జాతి వివక్ష మూసేవారికి సమితి సభ్యత్వానికి పొసగదని లాంఛనంగా ప్రకటించాలని అన్నారు.

నైజీరియా ఆఫ్రికా పరిపాలనకు సమితి దక్షిణాఫ్రికాకు యిచ్చిన ఉత్తర్వును ఉపసంహరించాలని శ్రీ మయాకీ కోరారు.

ప్రాథమిక సూత్రమైన శాంతియుత సహజీవనాన్ని కమ్యూనిస్టు చైనా నిర్లక్ష్యంచేసి సంతవరకు, ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో కమ్యూనిస్టు చైనా ప్రమేయం కలుగజేసుకున్నంత కాలం సమితిలో చైనా ప్రవేశాన్ని తమ దేశం అంగీకరించజాలదన్నారు.

యిబ్బందులను ప్రోత్సహించేవారిని సమితి సభ్యత్వానికి ఎవరూ బలవరచ జాలరని శ్రీ మయాకీ వివరించారు.

—:o:—

బడుగు దేశాలకు జపాన్ సహాయం

టోక్యో, అక్టోబర్ 12 బడుగు దేశాలకు ఆర్థిక సహాయం చేస్తున్నట్టు జపాన్‌ది ఐదవ స్థానమని జపాన్ ఆర్థికశాఖ హాటిజ్య పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ప్రచురించిన అధికార పత్రికలో పేర్కొన్నట్లు జపాన్ వార్తా సంస్థ క్యోడో తెలిపింది

తతిమ్మా నాలుగు దేశాలు అమెరికా (ఫ్రాన్స్ బ్రిటన్, పశ్చిమ జర్మనీలు. 1964లో జపాన్ 24వ్వర కోట్ల డాలర్లు సహాయంగా ఇచ్చింది

గణపవరం, ముధోల్ పంచాయతీ సమితులు

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఉత్తమమైనవిగా ఎన్నిక

హైదరాబాద్, అక్టోబరు 8: పశ్చిమ గోదావరి జిల్లాలోని గణపవరం పంచాయితీ సమితి ఆంధ్ర ప్రాంతంలోను, ఆదిలాబాద్ జిల్లాలోని ముధోల్ పంచాయితీ సమితి తెలంగాణా ప్రాంతంలోను, ఉత్తమ పంచాయితీ సమితులుగా 20 వేల రూపాయల వంతున నగదు బహుమతిని పొందుతాయి. అభివృద్ధి పనులను శీఘ్రంగా అమలు జరిపే సమితులను ప్రోత్సహించేందుకు బహుమతి పథకం కొద్ది సంవత్సరాల క్రితం ప్రవేశ పెట్టారు.

ఇదే పథకం కింద కృష్ణా జిల్లా బుద్ధవరం గ్రామ పంచాయితీ ఆంధ్ర ప్రాంతంలోను, మెదక్ జిల్లా తూప్‌రాన్ గ్రామ పంచాయితీ తెలంగాణ ప్రాంతంలోను ఉత్తమ పంచాయితీలుగా 15 వేల రూపాయలు వంతున నగదు బహుమతులు లభించాయి.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన గత మాసాంతంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో బహుమతులయిచ్చేందుకు ఉత్తమ సమితులు, పంచాయితీలు ఎన్నిక చేయబడినట్లు నిన్న రాత్రి ప్రభుత్వం జారీ చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలుస్తున్నది. వివిధ జిల్లాస్థాయి సంఘాలు ఈ సిఫారుసులుచేశాయి ఈ బహుమతి మొత్తాలను, ఆయా సమితులు పంచాయితీల ఇతోధిక అభివృద్ధికి వినియోగిస్తారు.

రక్షణనిధికి తెలుగు సినీప్రముఖుల విరాళం

125 వేల రూపాయలు సమర్పణ

హైదరాబాద్, అక్టోబర్ 11 ఇటువల ఇక్కడ శ్రీ సారథి స్టూడియోస్‌లో చలచిత్ర పారిశ్రామికవేత్తలు, నిర్మాతలు, నటనటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు, డిస్ట్రిబ్యూటర్లు మొదలగు పలువురు చిత్ర రంగంలోని వారు సమావేశమై, జాతి సర్వతోముఖ క్షేమం, క్రమంగా సాధించిన స్వాతంత్ర్య పరిరక్షణార్థం మన సరిహద్దు ప్రాంతములలో అచంచల ధైర్యసాహసాలతో పోరాడుతూ, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి యుద్ధరంగంలో ఎకలాంగులైన సైనికుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి ఎక్కువ ఇరవై ఐదు వేల రూపాయలు నిరాళాలు ఇచ్చారు.

విరాళములు ఇచ్చిన సంస్థలు, వ్యక్తుల పేర్లు :

నవయుగ ఫిలింస్, దాని అనుబంధ సంస్థలు రు. 15 వేలు, శ్రీ సారథి స్టూడియోస్ : రు. 3 వేలు, వాణీఫిలింస్ : రు. 10 వే

అక్రమ వ్యాపారస్తులు దేశానికి ప్రజలశత్రువులు

దేశ రక్షణ చట్టం క్రింద చర్య తీసుకొంటామని వ్యవసాయ ఉత్పత్తి సదస్సులో ఎ. సి. హెచ్చరిక

విజయవాడ, అక్టోబరు 11—"ప్రస్తుత ఎరువుల పంపిణీ విధానంవల్ల రైతులకు నష్టములు చేసిన ఎరువు కూడ సకాలంలో అందకపోవటాన్ని గుర్తించి నేరుగా గ్రామాలకే ఎరువు నష్టములు చేసినట్లయితే ఎరువు సకాలంలో రైతుకు చేరటమే కాక, రైతు దాన్ని దుర్వినియోగ పరచటానికి అంగీకరించడు" అని ఇక్కడ మూడు రోజులుగ జరిగిన వ్యవసాయ ఉత్పత్తి సదస్సు అభిప్రాయం ప్రకటించింది. యకరం పద్ధతి మీద కాక పైరు అవసరాన్ని పట్టి రెవెన్యూ అధికారులు భూమిశిస్తు వసూలు చేసే ఆధారం మీద రైతుకు ఎరువు కార్డులు నష్టములు చేయాలని సూచించారు.

సూపర్ ఫాస్ఫేటులో కల్తీ అరికట్టటానికి అప్పుడప్పుడు శాంపిల్సు పరిశీలించి కల్తీ చేసిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని సూచించారు. పచ్చి ఎరువు వాడకం ప్రయోజనాన్ని గురించి ప్రస్తుతం వరిపైరులకు తృతీయ ప్రణాళిక అంతానికి 60 శాతం యకరాలకే వాడబడగలదని, అందువల్ల పచ్చి ఎరువు ఉత్పత్తికి అవకాశ ముండే ప్రాంతాల కంతా దానిని నష్టములు చేసే ప్రయత్నం చేయాలన్నారు. మెట్టపాలాలలో 'మేడ సెనర' సీజనుకు ముందు గా పెంచి వర్షాలు వచ్చే టప్పటికల్లా భూమిలోదున్ని సిద్ధంగా ఉండాలని, మిశ్రమ పచ్చి ఎరువులు వాడకం ప్రోత్సహించాలని సూచించారు.

మేలు రకం విత్తనాల ఉపయోగం గుర్తించి విత్తనాల సరఫరా మీద కట్టుణ్ణమైన కంట్రోలు ఉండాలని తప్పుచేసిన వారిపై శిక్ష తీసుకునే అధికారం ఉండాలని సూచించారు. మిశ్రమ విత్తనాల బరీదు సామాన్య రైతులు భరించ లేరని అందువల్ల సబ్సిడీ యిచ్చి నష్టములు చేయాలని సూచించారు. 50,000 యుకరాలుగల కొన్ని గ్రామాలకు ఉపయోగ పడేందుకు అయిదారు బ్లాకులలో విత్తనాల ఫారములు ఏర్పరిచి, వాటిని ప్రత్యేక విస్తరణ శాఖ సిబ్బందిచేత తనిఖీ చేయిస్తూ, వారిచే సర్టిఫికేటున్న విత్తనాలనే అమ్మాలని సూచించారు. ఎరువుల సరఫరాలో కలెక్టరుకు సలహా యిచ్చేందుకు జిల్లా సంఘంలో ముగ్గురు నలుగురు అభ్యుదయ రైతులకు స్థానం ఇవ్వాలని సూచించారు.

మురుగు కాలవలను రిపేరు చేయించి ముంపు ప్రమాదాన్ని నివారించటం అత్యవసరమని అప్పుడు ప్రతి యకరానికి రెండూ మూడు బస్తాలు ధాన్యం అధనంగా పండించవచ్చని సూచించారు. చిట్టచివరి పొలాలకు నీరు అందటంలేదని ఈ సమస్యను త్వరలో నివారించాలని సూచించారు. భూగర్భంలో ఉన్న నీటి సదుపాయాలను అన్వేషించటానికి గొట్టం బావులు, ఫిల్టరు పాయింట్లు త్రవ్వాలని, ప్రతి జిల్లాలో విద్యుచ్ఛక్తితో త్రవ్వే యంత్రాలు రైతుకు అందుబాటులో ఉండాలని సూచించారు.

భూసార సంరక్షణ శాసనాన్ని త్వరలో చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రెండవ పంట పండించటం విషయంలో గోదావరి డెల్టాలో మాత్రమే పరిమితంగా అవకాశం యివ్వాలని కృష్ణానదిలో నీటి ఇబ్బంది ఉండదు కాబట్టి అవసరమైతే తుంగభద్ర, నాగార్జున సాగర్ నీరు లభ్యం అవుతుంది. కాబట్టి అలా పరిమితం చేయవలసిన అవసరం లేదు అని సూచించారు.

భూమికి జబ్బులు చేయకుండా మందులు యిచ్చి భూసారాన్ని పెంపొందించాలని పచ్చి ఎరువు పండించే వారికి నీటి రుసుము వసూలు చేయకూడదని సూచించారు.

ప్రత్తి పండించే విషయంలో తక్షణమే ఒక కమిటీని నియమించి ప్రత్తి పంట విస్తరణ చేసేందుకు కేంద్రం ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు వచ్చే ప్రత్తి అభివృద్ధి కౌన్సిలు సమావేశంలో తీసుకోవాలని సూచించారు.

సదస్సు రెండు గ్రూపులుగా చీలి వివిధ విషయాలు చర్చించింది. మొదటి గ్రూపు పైరులు, భూమి పరిస్థితి పరపతి సౌకర్యం మొదలగు అంశాలు చర్చించింది. రెండవ గ్రూపు నీటి పారుదల మురుగు, ప్రమాదం భూగర్భ నీరు, రెండవ పంట మొదలగు అంశాల గూర్చి చర్చించింది.

ఈ చర్చలలో శ్రీయుతులు వావిలాల గోపాల కృష్ణయ్య, కాకాని వెంకటరత్నం వడ్డి శోభనాద్రి, పుయ్యూరు రాఘవరెడ్డి, ఎన్. బి. పాండ్య మొదలగువారు ప్రసంగించారు. వ్యవసాయ శాఖ జాయింటు డైరెక్టరు శ్రీ ఎం. కె. అదోని వందన సమర్పణ చేశారు.

సదస్సు ముగింపు సమావేశంలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ అక్రమ వ్యాపారులు తమ ప్రథమ శత్రువులని వారి మీద దేశ రక్షణ చట్టం క్రింద చర్య తీసుకోటానికి వెనకాడను అని హెచ్చరించారు. ప్రభుత్వం ఏ మంచి పని తలపెట్టినా ప్రజలందరు సహకరిస్తే తప్ప ప్రయోజనం ఉండదు అన్నారు. ఎరువుల పంపిణీలో బ్లాకు మార్కెటు జరగటం దేశద్రోహం అన్నారు. ప్రతి దానికి, ముఖ్యంగా ఎరువు విషయంలో రైతులు ప్రభుత్వం మీద ఆధార పడక ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ రైతులు అధికోత్పత్తి సాధించి దేశ రక్షణ చేయాలి అని ఉద్బోధించారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య పోరు విరమణ జరిగినా దేశ రక్షణకై జరిగే యుద్ధ కృషికి ప్రజలు విరాళాలు యిస్తూనే వున్నారు: డైయర్ టాకిస్ బ్రూయెరీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. ఎస్. మోహన్ జవాన్లకుగాను 50 వేల బ్రాంది, రమ్ సీసాలను పదాతిదళాధిపతి జనరల్ జె. ఎన్. చౌధురి అందజేస్తున్నప్పటి చిత్రము. ప్రక్కన వున్నవారు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టరు కెప్టెన్. వి. ఆర్. మోహన్.

బందరు రేవు సత్వర అభివృద్ధికి చర్యలు

— మంత్రి శ్రీ రాఘవులు హామీ

(ప్రత్యేక విలేఖరి) బందరు, అక్టోబర్ 12:

బందరు రేవు పూర్వం ఔన్నత్యంలో వున్నా నేడు శిథిలావస్థలో వుంది. ఈ రేవును ఆధునికంగా, సాంకేతికంగా అభివృద్ధిపరచవలసివుంది. ఈ రేవుకు బాలారిష్టాలు తీరిపోయినట్లే. ఇక అభివృద్ధి పనులకు ఎట్టి ఆటంకాలు వుండబోవు అని రాష్ట్ర పి డబ్ల్యు. డి. మంత్రి శ్రీ తానేటి వీరరాఘవులు హామీ ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం మత్స్య పరిశ్రమకు ప్రోత్సాహం యిస్తున్నది. దీనిని యిక్కడ సక్రమంగా ఉపయోగించుకుని ఈ పరిశ్రమ స్థాపనకు పూనుకోవలసినదిగా మంత్రి సూచించారు.

"ఏదేనా పని చేయాలంటే 2 నుండి 3 లక్షల టన్నుల ఎగుమతి జరిపినప్పుడే లాభదాయకంగా ఉంటుంది. అందుచేతనే యస్. టి. సి. వారు ఎగుమతి విషయంలో వ్యాపార దృష్ట్యా శతాంటి నిబంధన పెట్టున్నారని, ఇది ఆలోచించాల్సిన విషయమని మంత్రి అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శాసన మండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రసంగిస్తూ "రాష్ట్ర" అభివృద్ధి అనేది, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. ఏ అభివృద్ధి అయినా అంచెలంచెలుగా జరగటం సహజమే అయినా, ఈ రేవుకు ప్రకృతి కూడా వ్యతిరేకంగా ఉండటం ఒక కారణం.

రేవు సమీపానికి రైల్వే లైను పొడిగింపు అవసరం అయితే ఇది కేంద్రానికి సంబంధించినందున వలన ఆలస్యం కావచ్చునని, అయితే రాష్ట్ర స్థాయిలో జరగాల్సిన అభివృద్ధిపనుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా జరిపించాలని మంత్రి శ్రీ రాఘవులు ఎంతో ఉత్సాహంలో ఉన్నారు. మంత్రి రాఘవులు యీ బందరులోనే చదువుకున్నారని, పట్టణము గురించి వారికి పూర్తిగా తెలిసియే ఉన్నదని ప్రయాణములో తెలుసుకున్నాను అని అన్నారు. శ్రీ బ్రహ్మయ్య.

శ్రీ తిరుమలశెట్టి పరమేశ్వరుడు (రేవు పనిలో అనుభవజ్ఞులు) ప్రసంగించారు.

శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ తానేటి వీరరాఘవులు యిక్కడి రహదారి బంగళాలో స్థానిక కాంగ్రెసు వాదులతో యిష్టాగోష్ఠి సంప్రతింపులు జరిపారు.

అనంతరం మంత్రి, కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్, పి. డబ్ల్యు. డి. సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ ఇ. జి. కె. మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యం. సోమేశ్వరరావు, రేవు అధికారి శ్రీ కూనీ మహమ్మద్, పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, రేవు వ్యాపార సంస్థకు చెందిన శ్రీ ముసునూరి జగన్నాధరావు, శాసన సభ్యులు శ్రీ పిన్నింటి పమిడేశ్వరరావు, సర్వశ్రీ గాలెట్ వెంకటేశ్వర్లు, యం. యస్. ప్రసాద్ యింకా ఇతర సాంకేతికాధికారులతో లాంచీలో ప్రయాణం చేసి బారువరకు వెళ్లి రేవును క్షుణ్ణంగా పరిశీలించారు.

మంత్రి అనేక విషయాలపై అధికారులను ప్రశ్నించి తెలుసుకున్నారు.

మంత్రి బృందం రేవు పిడ్డకు రాగానే రేవు అధికారి శ్రీ కూనీ, వ్యాపార సంస్థ తరుపున శ్రీ ముసునూరి జగన్నాధరావులు స్వాగతం చెప్పి పుష్ప మాలలు సమర్పించారు.

భోజనానంతరం స్థానిక పెద్దల సమావేశం రహదారి బంగళాలో జరిగింది. రేవు అభివృద్ధి సంఘం కన్వీనరు శ్రీ మండలి వెంకట కృష్ణారావు స్వాగతం చెప్పి, రేవు అభివృద్ధి అవశ్యకతను వివరించి, పథకాలను గురించి ప్రసంగించారు. శ్రీ బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. నాయకులకు మాజీ చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు తేనీటి విందు చేశారు.

రేవులో అభివృద్ధి పనులు ప్రారంభించబోయే దానికి ముందు రేవులో సామానులు ఎగుమతులు వేగంగా జరిపించేందుకు శ్రీ ముసునూరి జగన్నాధరావు కొన్ని సూచనలు చేశారు. ఇనుపరాయి ఎగుమతులతో పాటు ఎరువులు వగైరాల దిగుమతులకు ఈ రేవుకు అవకాశం యివ్వాలని, లేనిచో వ్యాపార నిర్వహణ కష్టసాధ్యమన్నారు. అనంతరం వందన సమర్పణ చేశారు.

చక్కని చేనేత గుడ్డ...
చాలా గట్టిది, ఎక్కువ మన్నిక
చక్కగావుంది, చిరకాలం మన్నే దొక్కాగుడ్డ ఏది?
చేనేత వస్త్రాలు చూడండి. నేతగాని పనితనం.
పటుతరమైన గుడ్డ మీద సమ్మకంగా జీవనగలం.
చేనేత వస్త్రాలు కొనుక్కోడానికి హాయిగా వుంటాయి. చక్కగా
ఉతుక్కోవచ్చు. ఇస్త్రీ పెట్టితే నిగనిగలాడుతూ వుంటుంది. మీరనుకున్న
దానికంటే దర తక్కువ. దొక్కాలంటి రకరకాల గుడ్డలు కలవు.
అధునాతనమైనవి ధరించండి. చేనేత వస్త్రాలనే ధరించండి.
పాండ్‌లూమ్ హౌస్
9, రతన్ బజార్, మద్రాసు-3

మా డో రూము
తేదీ 17 అక్టోబరు 1965
ఆదివారము కూడా
తెరిచియుంచబడును

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 12: కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	70—85
2. పసిడి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	56—63
4. సజ్జలు	100—120
5. కందులు	
6. ఎర్రకందులు చిన్నవి	76—88
7. పెసలు	77—86
8. మినుములు	66—73.50
9. అలసందలు	
10. శనగలు	140—150
11. ఉలవలు	62 63
12. తెల్లముదు	32—50
13. మిరప	195 256
14. చింతపండు	135—215
15. ఉల్లిగడ్డ	19—26
16. గోధుమలు	110—122
17. ఎర్ర గోధుమలు	90—98
18. మక్క గోధుమలు	108—118
19. కుసుమలు	84—86
20. నువ్వులు	175—185
21. ఆలాతి పలుకు చిన్నది	122—132
22. ఆలాతిపలుక పెద్దది	158—160
23. ఆముదాలు	90 93
24. ప్రతి గింజలు	60—62
25 మంచిమావి	
26. పెద్ద కందిపప్పు	122 128
27. చిన్న కంది పప్పు	110—115
28. మినపప్పు	90—94
29. పెసరపప్పు	110 114
30 శనగపప్పు	
31. పిరిశనగపప్పు	120—122
32. అంకపప్పు	
33. భనియాలు	180 190
34 ఆలాతికారా	90—100

వెండి మార్కెట్

హైదరాబాద్ అక్టోబర్ 12. నిమ్మదాల రాఘవులుగారి చం దయ్య, వెండి బంగారం వరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్. ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలో గాము రు. 293—00
2. వెండి 10 గాముల రు. 3.00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 12:

వెండి కిలో గా	రు. 30 00
వెండి చిల్లరధర 10 గాము	రు 3 05

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలో గ్రాములు రెడీ రు. 290—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు
మీడియర్
కోడై పటాటి రు. 116—00

ఆముదం

100 కిలో గాములు
తిరువతూరు 215—00

కొబ్బరినూనె

కిలో ఎం. ఎస్. రు 81—50
ఆరోస్ రు. 81—00
రాజా రు 81—00

వేరుశెనగపిండి

72 కిలో బస్తా రు. 35—25

మతక ధాన్యం క్వింటాల్ రు 49; మేలిరకం రు 58: వ్యవసాయ సదస్సు సిఫార్సు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 12:

రాష్ట్రంలో ధాన్యాల ధరలను పెంచాలని ఇక్కడి జరిగిన వ్యవసాయ సదస్సు ప్రభుత్వానికి సూచించింది మతక ధాన్యం క్వింటాల్ ధరను రు 4[illegible] నుంచి రు 49 కు, మేలి రకం ధాన్యం క్వింటాల్ ధరను రు 52 నుంచి రు 58 కు పెంచాలని యీ సదస్సు కోరింది.

అయితే యీ హెచ్చు ధరలను వినిమయదారు చెల్లించ వలసిన అవసరం లేకుండా, ప్రస్తుత ప్రభుత్వ నిర్ణీత ధరకు, తాము సూచించిన ధరకు గల తేడాను ప్రభుత్వం సబ్సిడీగా యివ్వాలని ఈ సదస్సు కోరింది.

ప్రభుత్వం తలపెట్టిన లెవీలెట్ విధానాన్ని సదస్సు సూత్రప్రాయంగా అంగీకరించింది కాని రాలు బడి ఆధారంగా ఈ విధానాన్ని సవరించాలని కోరింది. ఈ లెవీ రేటు నుంచి ఒక ఎకరం భూమి గల వారిని అందరినీ మినహాయించాలన్నారు.

పంట భీమా పథకాన్ని అమలుచేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి హర్షం తెలుపుతూ, దీనిని క్రమ ప్రాంతాలలో ముందుగా అమలు చేయాలన్నారు.

ఆంధ్ర పట్ల కేంద్రం చూపుతున్న వైఖరిని గర్హిస్తూ, ఎరువులను తగినంతగా కేంద్రం సరఫరా చేయడం లేదన్నారు. కొత్తగూడెం, విశాఖపట్టణాలలో ఎరువుల కర్మాగారాలను త్వరలో నెలకొల్ప లేక పోతే, పిటికిచ్చిన లైసెన్సులను రద్దు చేయాలని కోరారు.

విత్తనాలను, ఎరువులను, వ్యవసాయ పరికరాలను రైతులకు వారి సంఘాల ద్వారా గాని, సహకార సంఘాల ద్వారాగాని అప్పు యిచ్చే పద్ధతిలో సరఫరా చేయాలనీ, ఈ అప్పును పంట సమయంలో రైతులు తీరుస్తారనీ సూచించారు. ఈ సదస్సు నిన్నటితో ముగిసింది.

రొడీషియా

(1 వ పేజీ తరువాయి)

యుల వైఖరిలో ఎలాంటి మార్పు లేదన్నారు.

బ్రిటన్, రొడీషియా ప్రభుత్వాల వైఖరిలో చాలా భేదం ఉన్నదని, ఈ భేదాన్ని తొలగించడం చాలా కష్టమని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యం అనేది సంప్రదింపులు జరిపే సమస్య కాదన్న నిర్ణయానికి తాము వచ్చామని, తన ప్రభుత్వం తీసుకొనే తదుపరి చర్యను గురించి తాను సాలిస్‌బరీ వెళ్లిన వెంటనే నిర్ణయం తీసుకొనగలమని ఆయన అన్నారు.

రొడీషియా ప్రజలు స్వాతంత్ర్యాన్ని కోరుతున్నారని, ఇప్పటి చర్యలలో తర్వాత చర్య స్వాతంత్ర్యాన్ని ప్రకటించడమేనని ఆయన స్పష్టం చేశారు.

'సురక్షితంగా చంద్రమండల యాత్ర అత్యంత దుర్లభం'

సోవియెట్ రోదసీ నిపుణుని అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: చంద్ర మండలంలో రోదసీ పరిశోధనా కేంద్రాన్ని దింపడానికి, విమానాల ద్వారాను, రాకెట్ ప్రయోగాల ద్వారాను ఇంతవరకు పొందిన అనుభవం 'నిరుపయోగమని', సోవియెట్ రోదసీ నిపుణుడు ప్రొఫెసర్ వి. ఇవాన్ చెంకో పేర్కొన్నారు.

సోవియెట్ యూనియన్ ఇటీవలనే ప్రయోగించిన, 'లూనా—7' ఉపగ్రహంపై ఇజ్వెస్తియాలో పాటకుల అడిగిన ప్రశ్నలకు ప్రొఫెసర్ ఇవాన్ చెంకో సమాధానమిస్తూ పై విధంగా తెలియ జేశారు. ఇజ్వెస్తియాలోని ఆ ప్రశ్నలు; సమాధానాల సమాచారం టాస్ వార్తా సంస్థ ద్వారా ఇక్కడకు తెలిసింది.

ఇప్పుడు మనం చేయ గలిగిందల్లా, రోదసీ పరిశోధనా కేంద్రాలలోని పరికరాలు కలసి మెలసి ఎలా పనిచేయ గలవో తెలుసుకొనే కార్యక్రమాన్ని "రిహార్స్" చేయడం ఒక్కటేనని ప్రొఫెసర్ ఇవాన్ చెంకో అన్నారు.

చంద్ర మండలం మీద మానవుడు దిగేటప్పుడు ఎలాంటి పరిస్థితి ఉంటుందో, అలాంటి పరిస్థితి భూమి మీద సృష్టించడం అసాధ్యమని ఆయన అన్నారు.

ఒక కేంద్రం తర్వాత మరొక కేంద్రాన్ని చంద్ర మండలానికి పంపడం ఒక్కటే మార్గమని, ఇది కూడా చాలా కష్టమైన విషయమని ఆయన చెప్పారు.

రోదసీ పరిశోధనా కేంద్రం సెకనుకు మూడు కిలోమీటర్ల వేగంతో చంద్ర మండలం మీదకు వెడుతుందని, అంత వేగంలో కేంద్రాన్ని భద్రంగా దింపడం కష్టమని, ఆ వేగాన్ని తగ్గించడం ప్రధాన సమస్య అని ఆయన అన్నారు.

టర్కీ ఎన్నికలలో జస్టిస్ పార్టీ విజయం

ఇస్తాంబుల్, అక్టోబర్ 12: టర్కీ పార్వ్రలక ఎన్నికలలో జస్టిస్ పార్టీకిపూర్తి మెజారిటీ లభించింది. నిన్న రాత్రి వరకు జరిగిన లెక్కింపులో జస్టిస్ పార్టీకి 57 శాతం సైగా వోట్లు వచ్చాయి.

ముఖ్య ప్రతిపక్షమైన రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ బాగా దెబ్బతిన్నది. జస్టిస్ పార్టీకి 37 లక్షల వోట్లు రాగా, రిపబ్లికన్ పార్టీకి 19 లక్షల వోట్లు వచ్చాయి.

సంఘర్షణకు కాశ్మీర్ సమస్య కారణం కాదు

మీర్ ఖాసిం ప్రకటన: భారత్ విధానంపై సమితిలో వివిధ ప్రతినిధి వర్గాల ప్రశంస

లండన్, అక్టోబరు 12:

భారత - పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణకు కారణం ఉభయ దేశాల విభిన్న జీవన విధానాలే కాని కాశ్మీర్ సమస్య అనబడేది కాదని సమితికి భారత ప్రతినిధివర్గం విస్పష్టంగాను, ఖచ్చితంగాను చెప్పిందని సమితి భారత ప్రతినిధివర్గ సభ్యుడు సయిద్ మీర్ ఖాసిం చెప్పారు.

న్యూయార్క్ నుంచి మీర్‌ఖాసిం స్వదేశానికి వెడుతూ నిన్న ఇక్కడ కొద్దిసేపు ఆగారు. ఆ సమయంలో భారత పత్రికా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ పై విషయం చెప్పారు.

భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య విధానాన్ని అవలంబిస్తున్నదనీ, పాకిస్తాన్ మత నియంతృత్వ దేశమనీ, ఈ యదార్థాన్ని సమితిలో చెప్పగా హర్షించడం జరిగిందని ఆయన అన్నారు.

పాకిస్తాన్ అవలంబిస్తున్న కుల మత, జీవన విధానాన్ని కాశ్మీర్ ప్రజలు నిరాకరించి, భారతదేశం అవలంబిస్తున్న లౌకిక, కుల, మత రహిత, ప్రజాస్వామ్య అభ్యుదయ జీవన విధానాన్ని కోరుకున్న విషయాన్ని కూడ యీ మారు సమితిలో విస్పష్టం చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "పైగా 1947 కన్నా యింకా ముందుకు వెళ్లి, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు, గాంధీ, నెహ్రూ నుప్పగు భారత నాయకులు అదర్శాలు అయిన ప్రజాస్వామ్య, లౌకిక విధానాలను అనుసరించాలని జాతీయ మహాసభ 1938లో చేసిన నిర్ణయాన్ని తెలియ జేయడం కూడా జరిగింది.

"కాశ్మీర్ ప్రజల అభిమతాన్ని అనేక మార్లు తెలిసివున్నారని, భారత దేశంలో భాగంగా ఉండాలన్న తమ అభీష్టాన్ని వారు పదేపదే స్పష్టం చేశారనీ కూడా వివరించాము.

"కాశ్మీర్‌పై సమితి తీర్మానాలకు కాలదోషం పట్టిందని, చచ్చి పోయిన గుర్రాన్ని ఎంత బాదినా ప్రయోజనం ఏమీ లేదనీ కూడా తెలియజేశాం."

శ్రీ ఖాసిం ఈ వేళ పారిస్‌కు వెడతారు. అక్కడి నుంచి భారతదేశానికి తిరిగి వస్తారు.



ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది
లైఫ్‌బాయ్ సబ్బుతో ఆనందంగా స్నానం చేయండి! మీరు ఉల్లాసంగాను
పరిశుభ్రంగాను మరియు ఆరోగ్యంగాను హాయిగాను వుంటారు. మీకు కలిగే
అత్యంత ఉత్సాహంవల్ల లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండవలసిన
అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీకు తెలిసికొందురు...
లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

ఎదిగే కురుపులా? కండరముల నొప్పా?
వాపుతో బాధా?
నొప్పినుండి
త్వరితమైన ఉపశమనము పొందుటకు
జాన్సన్స్* బెల్లాడొనా ప్లాస్టరు
వాడండి!
జాన్సన్స్ బెల్లాడొనా ప్లాస్టరు ఉపయోగించుటకు తయారుగా ఉంటుంది. దానిని వాడుట ఎంతో సులభము. దానిని వేడిచేయనక్కరలేదు లేక గుడ్డమీద పట్టించనక్కరలేదు. దానిని అంటించుటకు మీకు ప్రత్యేకమైన నైపుణ్యముగాని అర్హతలుగాని అక్కరలేవు. దాని రక్షణకైయున్న ప్లాస్టిక్ కవరును తీసి ప్లాస్టరును బాధగల దేహ భాగముమీద వేస్తే సరిపోతుంది. ప్లాస్టరు మీదనున్న రంధ్రముల వలన ప్లాస్టరు వేయబడిన దేహ భాగమునకు గాలి తగిలి ఎక్కువ సౌఖ్యముగా ఉంటుంది.
* ట్రేడ్‌మార్కు.
ఎల్లప్పుడూ జాన్సన్స్ బెల్లాడొనా ప్లాస్టరును అందుబాటులో పెట్టుకోండి!

జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
30, ఫ్లోటెల్ స్ట్రీట్, బొంబాయి-26

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఆశ్వయుజ బహుళ తదియ. 1965 సం. అక్టోబరు 13 బుధవారం బుధః తదియ : రా. 6—55; భరణి : ఉ. 8—58: వర్జ్యం: రా. 8—55 మొదలు 10—31 వరకు.

1965 సం. అక్టోబరు 14 గురువారం గురుః చవితి : రా. 5—56 : కృత్తిక: ఉ. 8—52: వర్జ్యం: రా. 12—29 మొ॥ 2—03 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం.ఆశ్వయుజ బహు॥ తదియ బుధవారం

5-వ ఉక్కు కర్మాగారం

—:o:—

5-వ ఉక్కు కర్మాగారం వ్యవహారంపై తిరిగి కొంత గాలి దుమారం ప్రారంభ మయింది. మధ్యప్రదేశ్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ ప్రకటన ఇందుకు కారణం. ఆయన ఈ ప్రకటన చెయ్యక ముందు కూడా మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉక్కు కర్మాగారం కోసం కూడా ప్రయత్నం చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఆ వార్తలకు ఒక సుస్పష్ట రూపం, ఒక హేతు వాదం ఈ డైరెక్టర్ ప్రకటన ద్వారా సమకూర్చబడినవి. ఇప్పుడు మధ్య ప్రదేశ్ వాదానికి టి. టి. కె సంఘం అనుకూలంగా ఉన్నదీ, లేనిదీ చెప్పటంకష్టం. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంలో తో జరుగుతూ వచ్చిన మర్యాదను బట్టిచూస్తే, ఇది ఇట్లా జరగడం అసంభవంఏమీ కాదన్న విషయాన్ని కాదనటం కష్టం. అయితే యిప్పుడు మధ్యప్రదేశ్ మంత్రులు ఎవ్వరూ కాక, ఒకానొక ఉద్యోగి ఈ మాటలు, ఆ కారణాలు వివరించి ఉన్నందు వల్ల ఇక్కడ రెండు మూడు ఊహలు చెయ్యడానికి అవకాశం ఏర్పడుతున్నది.

(1) విశాఖ ఉక్కు కర్మాగార ప్రాంతాన్ని విశాఖ జైలదిల్ల ప్రాంతం అంటున్నారు గనుక, ఆ జంట నామంలోనుంచి విశాఖను తప్పించి జైలదిల్ల అంటే ఎట్లా ఉంటుంది అన్న అభిప్రాయం కొందరిలో కలిగి ఉండవచ్చు. (2) మధ్యప్రదేశ్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ ఢిల్లీలో తమ వాద ఎటిమను మాపించి, ఆ వాదం విని అర్థమయి వారు బాగుంది అంటే, వారు ఇప్పుడే విశాఖను కాదని జైల దిల్ల వైపుకు మొగ్గుచూపుతున్నట్లు అభిప్రాయపడి వుండవచ్చు. (3) ఈ ఉక్కు కర్మాగారం సంబంధించి తొందరగా నిర్ణయం చెయ్యడం ఇష్టం లేక ఇటువంటి చిన్న తిగాదాలతో కాలయాపన చేస్తే బాగుంటుందన్న ఒక రకమైన అభిప్రాయం కేంద్రాధికారులలో బలిసి ఉండవచ్చు.

ఈ ఉక్కు కర్మాగారం ఆంధ్రప్రదేశ్‌కు రాకుండా ఏ ఇతర ప్రాంతానికి వెళ్ళినా సంతోషించేవారు లేకపోలేదు. ఇట్టి వైఖరి ఇంతకు పూర్వం కూడా బహు రకాలుగా ప్రకటింపబడింది. ఇప్పుడు దేశంలో ఏర్పడిన పరిస్థితిని బట్టి లేవు ప్రాంతాలలో ఇటువంటి కర్మాగారాల నిర్మాణం తిగదన్న వాదం ఒకటి ఇప్పుడు బలాన్ని పుంజుకుంటున్న ధోరణి కనిపిస్తున్నది. ఈ వాదాన్ని అంగీకరిస్తే శ్రీ విశ్వనాథం గారు అన్నట్లు ఇటువంటి కర్మాగారాలు మద్రాసు మొదలైన ప్రాంతాలలో కూడా ఏర్పడడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడుతుంది. అంతే కాక ఈ "సూపర్ పాసిన్" విమాన యుగంలో ఏ ప్రాంతానికి విమానదాడి ప్రమాదం అంటూ లేకుండా ఉంటుంది? కాబట్టి ఇటువంటి నిర్వీర్యమైన వాదాల వల్ల ప్రయోజనం లేదు.

ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణం అన్నది దేశం అవసరాల దృష్ట్యా, ఉచిత స్థలాలలో జరగాలి స్థలానికి సంబంధించినంత వరకు విశాఖపట్టణంకన్నా ప్రశస్తమైన స్థలం ఇంకొకటి లేదనీ, దేశంలో తాము మాచిన అన్ని స్థలాలకన్నా ఈ స్థలం అతి ప్రశస్తమైనదని, విశాఖపట్టణంలో ఈ కర్మాగారాన్ని నిర్మిస్తే పెట్టుబడి ఖర్చులు కూడా కిలిసివస్తాయని ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం వారు తమ నివేదికలో స్పష్టంచేసి ఉన్నారు. పైగా ఇప్పుడు ఈ కర్మాగారం స్థానాను గురించి మరొక విధమైన అభిప్రాయం ఏర్పడి పోయిన తర్వాత దానిని కాదంటే, వివిధ రాష్ట్రాల మధ్య అనవసరమైన రవరవలను పెంచినట్లు కూడా అవుతుంది ఇది దేశానికి ఎంతమాత్రం శ్రేయస్కరంకాదు. అందువల్లనే ఆంధ్రప్రదేశ్ అధికారులు ఎవ్వరూ ఈ మధ్య ప్రదేశ్ అధికారి మాటకు పెద్ద విలువనుఇవ్వడం లేదు కేంద్రం న్యాయంగా వ్యవహరిస్తుందని విశ్వసిస్తున్నారు. ఈ విశ్వాసం మంచిదే కాని, ఈ ఉక్కు కర్మాగారం సందర్భంగా తంత్రాలు జరిగే వ్యవధి ఇంకా తీరిపోలేదని మన రాష్ట్ర అధికార్లు మంత్రులు, ప్రజలుకూడా గ్రహించటం మంచిది. అదువల్ల ఈ విషయంలో ఇప్పుడు ఏమి జరుగుతున్నదీ, ఇటు వంటి నూతన వాదాలు ఎందుకు ప్రాదుర్భవిస్తున్నదీ, అందుకు తగిన విరుగుడులను ఆలోచించి తెలుసుకొనడం, ఆ ప్రకారం వ్యవహరించడం అవసరం.

విదేశాంగవిధానం: కొన్ని సూచనలు

పాకిస్తాన్ మన దేశానికి తెచ్చిపెట్టిన విషమపరిస్థితులవలన ఒక పెద్ద మేలు జరిగింది. ఇంతవరదాకా మన విదేశాంగవిధానం నిశ్శబ్దమైన వైఖరులో చిక్కి అల్లాడిపోతున్నది. ఇప్పుడు ఆ వ్యవహారం ఏమిటో ఇంకోసారి పరిశీలన చేసుకొనడం అవసరం అన్న అభిప్రాయం చాలామందిలో కల్గుతున్నది. ఇది పెద్ద విషయం.

పెద్ద విషయమే గాని, అది అట్లు అని అనుకున్నంతమాత్రంచేత అయేది ఏమీలేదు. అది పెద్ద విషయం కావడానికి పని అంటూ జరుగవలసి ఉంది. విదేశాలతో మన సంబంధాలు ఉన్నాయంటే, వారి విషయమై పట్టించుకొని ప్రయోజనకరమైన పద్ధతులలో వ్యవహరించవలసి ఉంది. ఈ ప్రయోజనం సమకూడితీరవాలి అంటే, విదేశాలతో మనం వ్యవహరించే పద్ధతిలో, విదేశాంగ వ్యవహార నిర్వహణంలో కొత్తచూపు ఏర్పడాలి. అందుకు మన లక్ష్యాలు ఏమిటి, మన యోగక్షేమాల లక్ష్యం ఎటువంటిది—ఇవి అన్నీ ఆలోచించుకోవాలి. వాటిని నిష్కర్షగా తేల్చుకోవాలి. నిర్వచనం కుదుర్చుకోవాలి. అంతర్జాతీయరంగంలో మనం కూడా బాధ్యతతో కూడిన ఒక దేశంగా వ్యవహరించాలి. అంటే, ఇట్లు చేసుకొనడం అవసరం.

ఇప్పుడు ఈ ఆలోచన జరుగుతోంది. కాని అది సవ్యంగా కొనసాగుతున్నట్లు తోచదు. "మమ్మల్ని బలపరుస్తారా నరే, లేకపోతే మీకు మాకు విరోధమే" అన్న డల్లెస్‌గారి ఆలోచనపద్ధతిలో ఇప్పుడు మన ఆలోచనలు చాలావరకు నడుస్తున్నాయి. శ్రీ డల్లెస్‌కు అయితే ఆ పద్ధతి ప్రకారం కొంతమంది అయినా మిత్రులు లభించారు. మనకు అంతమంది కూడా లభించరు. పైగా ఆ పద్ధతి పట్టి పనిమాలిన పద్ధతి. ప్రయోజనకరమైంది కాదు. అప్పుడు డల్లెస్‌కు అమాత్రం దేశాలన్నా మిత్రరాజ్యాలుగా దొరకాయి అంటే, వారికి ఏదో ఆశ చూపించగల శక్తి ఆయనకు బనకూడి ఉంది. సైనికంగా సంరక్షణం చేకూర్చగల్గడం, ఆర్థికంగా సహాయం చేయగల్గడం—ఈ రెండు ఆయనకు అప్పుడు ఉన్న సౌకర్యాలు.

ఇక్కడ మనం ఇంకో విషయాన్ని కూడా చూచుకోవలసి ఉంది. మన స్నేహసిద్ధాంతంగాని, స్నేహేతర సిద్ధాంతంగాని అంతా 'కాశ్మీర్' అనే ఒకే ఒక విషయంమీద ఆధారపడి వెళ్లాడుతున్నది. ఇప్పుడు కాశ్మీర్ విషయంలో అంతర్జాతీయంగా ఉన్న వైఖరులు పూర్వంలాగా లేవు. ఎంతగానో మారాయి. ముఖ్యంగా పాకిస్తాన్ తాను ఉన్నాను అంటూ బయలుదేరి, బలప్రయోగంతో ఆపీ, తుపీ—తేల్చుకుందామని ప్రయత్నంచేసిన అనంతరం నుంచి ఈ మార్పు బాగా అధికమై కన్పిస్తున్నది. ఇంతకీ యీ వ్యవహారం 18 సంవత్సరాలుగా ఎటూ తెగకుండా ఉండిపోయింది. అప్పుడు ఆయా దేశాలు—ఇదీ దీనిని వాయిదా వేసి లాభంలేదు. ఏదోవిధంగా తేల్చటం మంచిది అనుకున్నాయి—అంటే, అది మన యందు అమిత్రచర్య అనుకోవడం పద్ధతి అనిపించుకోదు.

ఇట్లా అని పాకిస్తాన్ ఏమి కోరితే, అది అట్లా ఇచ్చివెయ్యడం మంచిది అని అర్థం చెప్పుకోకూడదు. అట్లా అని అనడం కూడా లేదు. భారతదేశంమీద దురాక్రమణకు దిగిన మరుక్షణం నుంచి కాశ్మీర్ వ్యవహారంతో పాకిస్తాన్‌కు ఉన్న సంబంధం అంతా పూర్తిగా తెగిపోయింది. అంతరించిపోయింది. పాకిస్తాన్ స్వయంగా ఆపని చేసుకున్నది. కాశ్మీర్‌లో ఏవో చిల్లర మార్పులకు, సర్దుబాట్లకు తప్ప, అంతకన్నా ఎక్కువ పనులకు దిగి యీదేశంలో మనం వ్యవహరించే పద్ధతిలో, విదేశాంగ వ్యవహార నిర్వహణంలో కొత్తచూపు ఏర్పడాలి. అందుకు మన లక్ష్యాలు ఏమిటి, మన యోగక్షేమాల లక్ష్యం ఎటువంటిది—ఇవి అన్నీ ఆలోచించుకోవాలి. వాటిని నిష్కర్షగా తేల్చుకోవాలి. నిర్వచనం కుదుర్చుకోవాలి. అంతర్జాతీయరంగంలో మనం కూడా బాధ్యతతో కూడిన ఒక దేశంగా వ్యవహరించాలి. అంటే, ఇట్లు చేసుకొనడం అవసరం.

ఇప్పుడు ఈ ఆలోచన జరుగుతోంది. కాని అది సవ్యంగా కొనసాగుతున్నట్లు తోచదు. "మమ్మల్ని బలపరుస్తారా నరే, లేకపోతే మీకు మాకు విరోధమే" అన్న డల్లెస్‌గారి ఆలోచనపద్ధతిలో ఇప్పుడు మన ఆలోచనలు చాలావరకు నడుస్తున్నాయి. శ్రీ డల్లెస్‌కు అయితే ఆ పద్ధతి ప్రకారం కొంతమంది అయినా మిత్రులు లభించారు. మనకు అంతమంది కూడా లభించరు. పైగా ఆ పద్ధతి పట్టి పనిమాలిన పద్ధతి. ప్రయోజనకరమైంది కాదు. అప్పుడు డల్లెస్‌కు అమాత్రం దేశాలన్నా మిత్రరాజ్యాలుగా దొరకాయి అంటే, వారికి ఏదో ఆశ చూపించగల శక్తి ఆయనకు బనకూడి ఉంది. సైనికంగా సంరక్షణం చేకూర్చగల్గడం, ఆర్థికంగా సహాయం చేయగల్గడం—యీ రెండు ఆయనకు అప్పుడు ఉన్న సౌకర్యాలు.

ఇక్కడ మనం ఇంకో విషయాన్ని కూడా చూచుకోవలసి ఉంది. మన స్నేహసిద్ధాంతంగాని, స్నేహేతర సిద్ధాంతంగాని అంతా 'కాశ్మీర్' అనే ఒకే ఒక విషయంమీద ఆధారపడి వెళ్లాడుతున్నది. ఇప్పుడు కాశ్మీర్ విషయంలో అంతర్జాతీయంగా ఉన్న వైఖరులు పూర్వంలాగా లేవు. ఎంతగానో మారాయి.

బడిపిల్లలపై విషవాయువు

ఏడెన్ పోలీసుల చర్య

ఏడెన్, అక్టోబర్ 11 : 18 మంది బడిపిల్లలను అరెస్టుచేసినందుకు నిరసనగా 200 మంది బడిపిల్లలు ప్రదర్శన చేయగా, పోలీసులు ఆ పిల్లలపై 5 సార్లు బాష్పవాయువు ప్రయోగించారు.

రెండు వారాల తరువాత సెకండరీ, ఇంటర్మీడియట్ పాఠశాలలను ఇవాళ తెరిచారు. కాని విద్యార్థులెవరూ హాజరు కావడానికి నిరాకరించారు. విద్యార్థులందరినీ ఇళ్లకు పంపే ఉద్దేశ్యంతో పట్టణంలో మరో ప్రాంతానికి తీసుకు వెళ్లారు. అయితే అక్కడ విద్యార్థులు స్థానిక సెకండరీ పాఠశాల వైపు పూరేగింపుగా సాగగా వాళ్లను పోలీసులు అటకాయించారు. బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనలకు నిలయమైన క్రేటర్ ప్రాంతంలోకి వాళ్లు రాకుండా పోలీసుల అడ్డగించి తరిమివేశారు.

రక్షణావసరాలకు తగినంతగా ఉక్కు

దేశంలోనే ఉత్పత్తి: కేంద్రం నమ్మిక

న్యూఢిల్లీ, అక్టోబరు 12 :

అల్లాయ్, తదితర ప్రత్యేక రకాల ఉక్కును దేశంలోనే ఉత్పత్తి చేయడం ద్వారా, ఆయుధ కర్మాగారాల అవసరాలను పూర్తిగా తీర్చగలమని కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ విశ్వసిస్తున్నది.

రక్షణకు ప్రాధాన్యం యిస్తూ దేశంలో అధికంగా ఉక్కును ఉత్పత్తి చేయడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం వివరాలను ఆ మంత్రిత్వ శాఖ ప్రస్తుతం తయారు చేస్తున్నది.

ఆయుధ కర్మాగారాలకు ప్రత్యేకమైన ఉక్కును, అల్లాయ్ ఉక్కును కావలసినంతగా సమకూర్చడం ఈ కార్యక్రమం తక్షణ లక్ష్యం.

దేశాభివృద్ధి కార్యక్రమాలకు, రక్షణ వ్యవస్థకు సంబంధించిన ఉక్కు అవసరాలను తిరిగి అంచనావేసి, తదనుగుణంగా ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించడం దీర్ఘకాలికమైన లక్ష్యంగా పేర్కొనబడింది.

స్వల్ప కాలిక కార్యక్రమం వివరాలను సురించి ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి నిన వారంలో కంటెర్వారోను, రాంచీలోను ఉక్కు ఉత్పత్తి దారులతో చర్చలు జరిపారు. ఉత్పత్తిదారుల వైఖరి సుముఖంగా ఉన్నట్లు తెలియ వచ్చింది.

అల్లాయ్ ఉక్కును శీఘ్రగతిని ఉత్పత్తి చేయడానికి వీలుగా విద్యుత్తో కొలిమిలో జరిగే ఉత్పత్తిని, హార్థాలు పద్ధతిలో జరిగే ఉత్పత్తిని [illegible] దానికి, ఈ చర్చలు సమయోచితమైనవి [illegible] తెలిసింది.

నిధుల లభ్యం కావడాన్నిబట్టి ప్రభుత్వం ప్రయివేట్ రంగాలలోని అల్లాయ్ ఉక్కు కర్మాగారాల స్థోమతను పెంచిన జేయడానికి కూడా సంకల్పించారు.

దుర్గాపూర్ అల్లాయ్ ఉక్కు కర్మాగారం విస్తరణ ప్రథమ దశ ముగింపుకాలం నాటికి, అంటే 1966 సంవత్సరాంతానికి, అక్కడ 60 వేల టన్నుల అల్లాయ్ ఉక్కు ఉత్పత్తి అవుతుందని అనుకొంటున్నారు.

నాగ్పూర్ ప్రాణాళికాంతానికి ఆ కర్మాగారం ఉత్పత్తి స్థోమతను 180000 టన్నులకు పెంచాలని సంకల్పించారు.

భద్రావతి కర్మాగారం స్థోమతను లక్ష్యాన్ని 74000 టన్నులుగా నిర్ణయించారు. ప్రయివేట్ రంగంలో 150000 టన్నుల ఉక్కు ఉత్పత్తికి అనుమతిని యిచ్చారు.

జపాన్ నుంచి సాంకేతిక, ఆర్థిక సహాయం అందిన పక్షంలో సేలం కర్మాగారంలో 2.5 లక్షల టన్నుల కన్నా ఎక్కువ గ్రేడు అల్లాయ్ ఉక్కును ఉత్పత్తి చేస్తారు.

[illegible] లక్ష్యమైన 165 లక్షల [illegible] ఏ మాత్రం తగ్గించ [illegible] తెలిసింది.

(ఎస్. ఎం)

ప్రభుత్వము నిల్వలేదు. అయితే గట్టిగా వ్యవహరించటం అన్న విషయం ఒకటి, ఆ విషయాన్ని గురించి విదేశాల నుంచి వినవచ్చే అనుకూల, ప్రతికూల విమర్శలను పట్టుకొని, ఆ విమర్శలను మన విధానాలమీద ఏలుబడి సాగించేయడం ఇంకో విషయమూను. ఆ విమర్శలనుబట్టి ఆ విమర్శ చేసిన దేశంపట్ల మన విధానాన్ని ఏర్పాటు చేసుకొనడం అన్నది ఎప్పుడూ మంచి విషయంకాదు.

అట్లాకాక, ఇతరదేశాల అనుకూల, ప్రతికూల విమర్శనములనుబట్టి మన విధానాలు నిర్ణయించుకొనడం అంటూ పెట్టుకుంటే అందువల్ల బహువిధాలైన వక్రగతులు సమకూర్చటం అవుతూ ఉంటాయి. ఇంతవరకు మన సంగతి అట్లానే ఉంది. పంచశీలను, విబంధ విధానం—వీటిని అనుసరిస్తున్నట్లు నటిస్తూ, వాటిని ఏమాత్రం అనుసరించక, వ్యవహరించిన దేశాలతో బలవంత పద్ధతిలో సహచర్యం పెట్టుకొని ఉన్నందువల్ల యే రకమైన వక్రగతులు సమకూర్చవం అయినాయో, అటువంటి వక్రగతులే యీ రకం పద్ధతిని అనుసరించడం వలన కూడా సమకూర్చవం చెందుతాయి.

మనం యిక్కడ ఒక విశ్వాసం పెట్టుకు వ్యవహరించాము. అందుకు ఒక రకమైన భ్రమ కారణం అయింది. ఈ సిద్ధాంతాలకు విశ్వవ్యాప్తి ఉన్నదని, వాటి అర్థం అన్నిచోట్లా ఒక్కటిగానే ఉంటుందని పనికి మాలిన అభినంది ఒకటి కల్పించుకొని, వాటిని నమ్మి ఆ ప్రకారం వ్యవహరించినట్లయితే, విబంధ కార్యాచరణ క్షేత్రాన్ని విస్తృతం చేస్తున్న వాళ్లం అవుతున్నామని అనుకున్నాము. ఇక్కడ నిజంగా నమ్మడం ఉన్నదా? నమ్మినట్లు నటించాము.

ఇది పనిచేసిందా? చైనా అడ్డదిడ్డంగా నడిచింది. అది మొదట హెచ్చరిక. అందువల్ల అనుభవానికి వచ్చిన తొలి గుణపాటం మనకు ఒక్కసారిగా వంటపట్టలేదు.

ఇండోనీసియాతో సంబంధాల సంగతి తీసుకొని చూచినా, మన వ్యవహార లక్షణం ఇట్టే అర్థమవుతుంది. యదార్థాలు కళ్లకు కట్టినట్లు కన్పిస్తూ ఉంటే, వాటిని తప్పించుకు తిరగడానికి మనం ఎట్లా ప్రయత్నించింది వ్యక్తం అవుతుంది. వాస్తవిక విషయాలు ఇట్లా ఉన్నాయని, వాటిని ఎదుర్కొనితీరాలని మనకు బుద్ధిపుట్టలేదు. సంకోచించాము. మన విధానాలను ఆ వాస్తవిక విషయాల దృష్ట్యా సమీక్ష చేసుకోలేదు. ఎప్పటి సంగతో ఎందుకు? జరిగిన మూడు సంవత్సరాలుగా ఇండోనీసియా చైనాకు క్రమంగా దగ్గర అవుతూ వస్తున్నది. కమ్యూనిస్టు చైనాతో జోస్తీని అధికం చేసుకుంటూ వస్తున్నది. పెద్ద అనుబంధాన్ని కల్పించుకుంటూ వస్తున్నది. విబంధ విధానంలో ప్రధానమైన అంశాలు కొన్ని ఉన్నాయి. వాటిల్లో—ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదు—అన్నది ఒకటి. మలేసియాతో పెట్టుకున్న తగాదాలో ఇండోనీసియాలో ప్రధాన సూత్రాన్ని తప్పి వ్యవహరించింది. ఆ సూత్రాన్ని కాలరాచింది. ఆ సూత్రం ఇండోనీసియాకు అవసరం లేకపోయిందని ఆ సూత్రం తనకు కొరగదని ఇండోనీసియా అనుకున్నదని చెప్పడానికి మలేసియాతో ఆ దేశం పెట్టుకున్న తగాదా ఇంకో ఉదాహరణం.

ఇప్పుడు "కొత్తగా పైకి వస్తున్న శక్తుల" సిద్ధాంతం ఉంది. ఈ సిద్ధాంతాన్ని గూడా ఇండోనీసియా అవలంబించి అనుసరిస్తున్నది. ఈ సిద్ధాంతం లక్షణం ఏమిటి? సామ్రాజ్యవాదులు "ప్రాభవ మండలాల" సిద్ధాంతాన్ని అనుసరిస్తారు. ఈ "కొత్త శక్తుల" సిద్ధాంతం అందుకు భిన్నం ఎంత మాత్రం కాదు. ఈ "కొత్త శక్తుల" సిద్ధాంతానికి సరిపోయిన దేశాలు ఆసియాలో రెండంటే రెండే ఉన్నాయి. ఒకటి—చైనా, రెండవది—ఇండోనీసియా. హిందూమహాసముద్రానికి ఇండోనీసియా సముద్రం అని పేరు పెట్టడం, నికోబార్ దీవుల్లో ఇండోనీసియాకు తన జరాంతర్గాముల సహాయంతో మనుష్యులను దింపడం—ఆ దేశంలో వచ్చిన యీ కొత్త మార్పుకు గుర్తులు.

చివరికి ఇండోనీసియా ఇంకోపని చేసింది. సమతిలోంచి బయటికి వచ్చింది. దీని అర్థం ఏమిటి? అంతర్జాతీయంగా ఒక దేశానికి ఏమి బాధ్యతలు ఉన్నాయో, ఆ బాధ్యతలను తిరస్కరించడమనే కదా అర్థం.

ఇంత జరిగినా, మనం ఇండోనీసియాను అమూల్యమైన స్నేహితుని మాదిరిగా పరిగణించడానికి సిద్ధపడుతున్నాము. ఒక అరు నెలల క్రిందట మన దేశం ఉద్యోగి ఒకరు ఇండోనీసియాకు వెళ్లారు. ఎందుకుట? మలేసియాతో ఇండోనీసియా తగాదాలో భారత దేశం తటస్థంగా ఉన్నదని విన్నవించుకోడానికి, ఎప్పుడు? ఆస్ట్రేయ ఆసియాలో మన యోగక్షేమాలు దెబ్బతినగల ప్రమాదానికి గురికాగల పరిస్థితి ఏర్పడుతున్నప్పుడు, మలేసియా మనుగడకు ఎసరు అంటూ వస్తున్నప్పుడు.

రెండు నెలల క్రిందట మనం ఇంకోపని చేశాము. సుకర్ణోగారి దర్బారుకు ఇంకో మనిషిని పుత్తెంచాము. ఆయన ఎవరో కాదు. మన రాయబారి. ఆయన కూడా మన రాజ్యలంత్రాన్నంతా అక్కడ ప్రదర్శించారు. స్నేహితులను సంపాదించుకొనడంకోసం అని అది జరిగింది. ఆయన జోగ్జకార్తాలో మాట్లాడుతూ భారతదేశం లక్ష్యాలు, ఇండోనీసియా లక్ష్యాలు ఏవిధంగా ఒక్క తీరుగా ఉన్నదీ ఏకరువుపెట్టారు.

ఆ తర్వాత ఏమిజరగాలో అదే జరిగింది. ఏవి, జరిగిందో మనం చూశాము. పాకిస్తాన్‌కు మనకు సంఘర్షణ అంటూ ప్రారంభమైంది. అప్పుడు యీ ఇండోనీసియా యేమిచేసింది? మనల్ని కాదన్నది. పాకిస్తాన్‌ను బౌనన్నది. చైనాతో తగాదాలో కూడా ఇండోనీసియా మన ముఖం చూడలేదు. చైనాను బలపరచింది. అంతటితో ఆగిందా? రాబల్సిందికి ఆయుధాలు సహాయంగా ఉరికిస్తానన్నది.

ఇప్పుడు ఆ దేశంలో, ఇండోనీసియాలో అంతర్యుద్ధం ప్రారంభమైంది. ఇది ఎందుకు ప్రారంభమైంది, త్వరగా ఆగిపోతే బాగుండును—అని ఇప్పుడు ఆదుర్దాపడుతున్నాము. మరి ఆ ప్రభుత్వం ఎటువంటిది? పట్టి సాపసికమైన పద్ధతుల అనుసరించే లక్షణం పెంచుకొన్నది. ఆ లక్షణం మన యోగక్షేమాలకు విఘ్నకారిగా ఉంటున్నది.

ఇండోనీసియాతో మన అనుభవం ఇట్లా ఉన్నది. అరబ్ రిపబ్లిక్‌తోకూడా మన సంబంధాలు ఇట్లానే పరిణమించవచ్చు. ఇప్పుడు అరబ్ రిపబ్లిక్ తాలూకు 'మేలైన' న్యాయస్థానం పాకిస్తానీ వోడమీద నిర్బంధాన్ని తొలగించిందని ఇట్లా అనడంలేదు. అక్కడ అందుకు సంబంధించిన శాసనం అట్లా ఉండి ఉండవచ్చు. వారికి ఇంకో మార్గాంతరం అందువల్ల కల్పించి ఉండకపోవచ్చు. అరబ్ రిపబ్లిక్ భారత్ పట్ల విరసంగా ఉంటున్నట్లు చెప్పడానికి ఇప్పటికి కారణం ఏమీ కన్పించదు. కాని సిరియా, ఇరాక్, జోర్డాన్, సౌది అరేబియా, లిబియా, యెమెన్, ఏడెన్‌ల అంతరంగిక వ్యవహారాలలో అరబ్ రిపబ్లిక్ అధికంగా జోక్యం చేసుకుంటున్నది. చేసుకొనడంలేదని ఎవ్వరైనా అనగలరా? ఇజ్రాయల్ ఉన్నదంటే అరబ్ రిపబ్లిక్ ఆ దేశాన్ని సర్వ నాశనం చేసి వనడంలేదా?

ఈ పద్ధతులను హర్షించడం మనకు ఎంత మాత్రం తగిన పనిగా తోచదు. ఆ హర్షించడం మన మంచికి మంచిదికాదు. అరబ్ రిపబ్లిక్‌కు కూడా యీ పద్ధతి క్షేమకరం కాదు. క్షేమకరం కాదని అరబ్ రిపబ్లిక్‌కు తెల్పడం మన బాధ్యత. ఆ పని మనం చేయడంలేదు. పైగా ఆ ప్రాంతానికి సంబంధించిన మన సర్వమైన విధానాన్ని కెయిరో దృష్టితో రచించుకుంటున్నాము. అంటే వల్ల మనకు కల్గిన లాభం ఏమిటి? ఆ లాభం ఇటీవల కాసాబ్లాంకాలో గూబల దాకా వచ్చింది. ఒక్క అరబ్ రిపబ్లిక్ తప్ప మరి యే యితర అరబ్ రాజ్యమూ మనల్ని బలపరచలేదు. అన్ని రాజ్యాలు పాకిస్తాన్‌ను బలపరచాయి. ఇది ఇట్లా జరిగిందని అరబ్ రిపబ్లిక్‌ను గూడా అనలేము. ఆ అరబ్ రాజ్యాలలో ఏఒక్క రాజ్యంమీద అరబ్ రిపబ్లిక్‌కు పెద్ద పలుకుబడిలేదు. ఇక వాటిని మన ప్రక్కకు త్రిప్పడం కెయిరోకు ఎట్లా సాధ్యం అవుతుంది? దీనినిబట్టి ఒక్క విషయం స్పష్టంగా తేలుతున్నది. అరబ్ ప్రపంచం పట్ల మన వైఖరి మార్చివాలి అందుకు మన యత్నం చెయ్యాలి. మరి ఆ యత్నం చేసే శక్తిని మనం కెయిరోకు కుదవపెట్టుకు కూర్చున్నాము. ఇప్పుడు దాన్ని సంరక్షించుకోవలసి వుంది.

ఇజ్రాయల్‌తో మన సంబంధాల విషయంలో కెయిరో మాట మాటగా వున్నదికాని, మనకు ఒకమాట అంటూ వున్నట్లు తోచటంలేదు. ఇది నీతిగల పనిగా కూడా కన్పించదు. ఇందువల్ల కెయిరో మనల్ని ఏమన్నా గౌరవిస్తున్నదా? గౌరవం చూపిస్తున్నదా? మనం అట్లా చేయక ఇంకా ఏమి చేస్తాము అనుకుంటున్నది.

మనకు దగ్గరలో వున్న దేశం వున్నది సింహళం. అక్కడ నిరుడు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలో శ్రీమతి బండార నాయకేను గెలిపించాలని చూశాము. అందుకే సింహళ భారతీయులకు సంబంధించిన ఒప్పందాన్ని వ్రాసుకున్నాము. ఆ ఒప్పందం మనకు ఎంత మాత్రము యోగ్యమైందిగాలేదు. అపలు ఆ ఒప్పందం వ్రాసుకుంటున్న నాటికి శ్రీమతి బండారనాయకే పద్ధతి యేమిటో పూర్తిగా తెలిసిపోయింది. అవిడకు చైనా అంటే ఇష్టం బలిసిపోయింది. ఆమెను బలపరచవలసిందిగా శ్రీ నాసర్ భారత్ ప్రభుత్వాన్ని గట్టిగాకోరినట్లు తెలుస్తుంది. సింహళ వ్యవహారాలలో శ్రీ నాసర్‌కు ఇంతటి ఆసక్తి ఎందుకు పెరిగింది. ? ఇందుకు ఒక్కటే సమాధానం కన్పిస్తుంది.అది చైనాప్రోద్బలంవలన శ్రీ నాసర్‌కు సింహళం అంటే ఎక్కడలేని మక్కువ ఎక్కువ అయింది. ఇంతకన్నా వేరు అర్థం ఇందుకు కన్పించదు. అయినా, మనం అమాట వినడానికి, పాలించడానికి తల ఒగ్గాము.

సింహళంలో శ్రీమతి బండారనాయకే వోడిపోయింది. అది మన అదృష్టం. అందుకు తగిన అర్హతను గూడా మనం సంపాయించుకోలేదు. అయినా ఆ అదృష్టం మనయందు వికసించింది.

నీతి నియమాలు లేని దేశాలను కొన్నింటిని మనకు మిత్రదేశాలుగా లెక్కకట్టుకొనడంలో గొప్పతనం వున్నదేమో తెలియదు. కాని అటువంటి దేశాం మీద అధికంగా ఆధారపడటం మాత్రం తగిన పనికాదు. అవివేకం. చైనా మీద, ఇండోనీసియా మీద ఆధారపడి చాలాకలంగా గడిపాము. అందువల్ల ఎటువంటి ఫలితం ఎదురైంద్ చూశాము, చూస్తున్నాము. ఈ పాటాన్ని బట్టి మనం ఏది ఏమిటో నేర్చుకోవలసి వుంది.

అందువల్ల ఇప్పుడు విదేశాంగ విధానాన్ని గురించి పునః సమీక్షణానికి దిగుతున్నప్పుడు, ఎవరు మనమాట అవునన్నారు, ఎవరు కాదన్నారు అనికాదు చూచుకోవలసింది. అసలు మన లక్ష్యాలే మారాలి. మనలక్ష్యాలకే కొత్త నిర్వచనాలను సమకూర్చుకోవాలి. మన అదర్శాలు,మన యోగక్షేమాలు ఏమిటో స్పష్టంగా ఆలోచించుకొని, వాటికి విశిష్టమైన నిర్వచనం ఇచ్చుకోవాలి.

మనకు ముఖ్యంగా కావలసింది ఏమిటి? మనం ఏప్రాంతంలో వున్నామో ఆ ప్రాంతము, ఆ ప్రాంతంతో పాటు సకల ప్రపంచము నిరుపద్రవంగా వుండాలి. మిక్కిలి అతివాద లక్షణం గల సమస్యలను తీసుకొని, వాటిని సమర్థించడం అభ్యుదయ పద్ధతి అనే భ్రమలోపడి కొట్టుకుంటూ, మనం ఏమి చేసినా, అందువలన లాభాన్ని చైనా పొందుతున్నదిగాని, మనం పొందడంలేదు. విప్లవాత్మకమైన పరిస్థితులు పరిపక్వం అయ్యేట్లు చూచుకోవాలని, అందువల్ల చైనాను మనం ప్రోత్సహించినట్లు మాత్రమే అవుతున్నది. మనం ఆర్థికంగా అభివృద్ధిని సాధించుకోవలసి వుంది. ఇందుకు పరిస్థితులు స్థిమితంగా, నిలకడగా వుండాలి. ఆఫ్రేషియా ప్రపంచం ఆర్థికాభ్యుదయాన్ని సాధించాలన్నా అందుకు పరిస్థితి ఇదే విధంగా స్థిమితంగా వుండాలి. ఆ స్థిమితత్వం వలన చైనా విస్తరణకు మార్గం ఏర్పడ్డం తప్ప, ఇంకో మేలు పని జరగదు.

చైనాతో మంచిమాట చెప్పుకొనడం మంచిదని ఇటీవల ఒకమాట వినవస్తున్నది. అంటే పని సాధ్యమా? సాధ్యమే అనుకున్నా మన గౌరవప్రతిష్టలకు దెబ్బ అంటూలేకుండా సాధ్యం అవుతుందా? ఇట్టి ప్రశ్నలను అట్లా వుంచి, ఈ రకమైన సయోధ్యను గురించి ఆలోచించినా, అంద

పాకిస్తాన్ చర్యలే పోరాటానికి కారణం

భారత్‌తో మలేషియా, సింగపూర్ ఏకీభవించినట్లు దినేశ్ సింగ్ పకటన

బాంకాక్, అక్టోబర్ 12 : కాశ్మీర్‌లోకి పాకిస్తాన్ సాయుధమూకలను పంపటమే భారత్—పాక్ సంఘర్షణకు మూలకారణమని మలేషియా, సింగపూర్ ప్రభుత్వాలు భారత్‌తో ఏకీభవించినట్లు విదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడిక్కడ ప్రకటించారు.

సింగపూర్, కౌలాలంపూర్‌లలో చర్చల అనంతరం స్వదేశానికి తిరిగివెడుతూ, శ్రీ దినేశ్‌సింగ్ నేడిక్కడికి వచ్చారు.

భారత్—పాక్ పోరాటం పుట్టుకొచ్చిన కాదని, రెండు దేశాలమధ్య జరుగుతున్న యుద్ధంమాత్రమేనని, మలేషియా, సింగపూర్ ప్రభుత్వాలు అంగీకరించినట్లు ఆయన వివరించారు.

భారత్‌తో పోరాటంలో తమకు పద్దతు నిస్తున్నందున అక్కడ పాకిస్తాన్ మలేషియాతో దౌత్యసంబంధాలను రద్దుచేసుకోవటానికి కారణమని ఆయన అన్నారు.

చైనాతో భారత్ వివాదం కేవలం సరిహద్దు సమస్య మాత్రమే కాదని ఆయన అన్నారు.

ఆగ్నేయ ఆసియా అంతటా ప్రజాస్వామ్యంతోపాటు మా జీవన విధానాన్ని కూడా నాశనం చేయాలని చైనా యత్నిస్తున్నదని ఆయన అన్నారు.

స్వరణ్‌సింగ్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

అంతకన్నా ముఖ్యంగా దురాక్రమణదారును సంతృప్తి పరచేందుకు ప్రయత్నించడం వల్ల గాని, యీ ఉభయ దేశాల మధ్య సుస్థిర శాంతిని సాధించడం సాధ్యం కాదు. అందువల్ల మా ప్రభుత్వ పరిస్థితిని అనుమానాలకు తావు లేకుండను, విస్పష్టంగాను చెప్పవలసిన అవసరం ఉంది. రాజ్యాంగ బద్ధంగాను, చట్టరీత్యాను, నైతికంగాను, ప్రజాభిమత ప్రాతిపదికగాను జమ్ము, కాశ్మీర్ రాష్ట్రం భారత దేశంలో అంతర్భాగం భారతదేశం అనుసరించే విధానానికి యిదే ప్రాతిపదిక. యీ విధానాన్నే మా దేశం అనుసరిస్తుంది భారత దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలతో పాటు కాశ్మీర్ ప్రజలు కలిసి, ప్రపంచంలో బృహత్ ప్రజాస్వామ్య దేశాన్ని తీర్చి దిద్దారు. వయోజన వోటింగ్ పద్ధతిలోనే ఎదేనదే జరిగే ఎన్నికల ద్వారాను, స్వేచ్ఛాయుతంగా ఎన్నుకునే ప్రతినిధుల ద్వారాను ఏర్పడే ప్రజాభిప్రాయం మేరకు ఈ దేశ వ్యవహారాలను నిర్వహించడం జరుగుతోంది. ప్రజల స్వేచ్ఛకు ఖాతరువ్వాడం, రూపం యిచ్చే ఉత్తమ మార్గం యిదే మరొకటి లేదు."

సమితిలో కమ్యూనిస్టు చైనాకు ప్రవేశం కల్పించాలని, ఇండోనేషియా తిరిగి సమితిలో చేరేటట్లు చేయాలని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు అయితే సమితిలో చేరడానికి ఈ రెండు దేశాలు విధించిన షరతులను మాత్రం ఆయన వ్యతిరేకించారు.

బెదిరింపులకు లొంగిపోయి, షరతులకు ఆమోదించినట్లయితే ఈ సంస్థకు మనుగడ లేదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

నిరాయుధీకరణను గురించి ఆయన ప్రస్తావిస్తూ, చైనా ఫ్రాన్స్‌లోనూ అన్ని దేశాలతో ప్రపంచ నిరాయుధీకరణ మహాసభ ఏర్పాటును సమర్థించారు. ఇంతవరకు సమితి నిరాయుధీకరణమహాసభ చేసిన కృషిని ప్రశంసించి, అన్ని దేశాలూ మాస్కో ఒప్పందాన్ని గౌరవించాలని, భూగర్భ అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం జరగాలని కోరారు.

దీనికి నాందిగా వెంటనే భూగర్భ పరీక్షలను కూడా పార్టీకి అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం క్రింద చేర్చాలని, సంప్రతింపులు కొనసాగుతుండగా భూగర్భ అణ్వస్త్ర పరీక్షలన్నింటిని నిలిపి వేయాలని ఆయన సూచించారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధాన్ని గురించి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రస్తావిస్తూ, అణ్వస్త్ర రహిత దేశాలు అణ్వస్త్రాల ఉత్పత్తి మాట తలపెట్టరాదని, అణ్వస్త్రాలు సంపాదించరాదని, అణ్వస్త్రాలు కల దేశాలు ఇకముందట ఉత్పత్తిని, సమ్మిళనం మానివేయాలని మెల్లగా ప్రస్తుతం ఉన్న నిల్వలు తగ్గింపుకు ఒప్పందం కుదుర్చుకోవాలని అన్నారు.



సికిందరాబాద్‌లోని తెలంగాణా స్పిన్నింగ్ మిల్సును కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి మిల్సును పరిశీలిస్తున్నారు.

రైతు సమస్యల పరిశీలన

నవంబర్‌లో సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 12—ఆంధ్ర ప్రదేశ్‌లోని రైతుల సమస్యలను పరిశీలించి, అధికారోత్పత్తికి మార్గాలను ఆలోచించడానికి నవంబర్ ఒకటి రెండు తేదీలలో హైదరాబాద్ రైతు ప్రతినిధుల, అధికార ప్రతినిధుల సమావేశం జరపడానికి తాము నిశ్చయించామని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఈ సమావేశానికి సీటి పారుదల, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీ మూరెల రామచంద్రారెడ్డి, అర్థిక మంత్రి శ్రీ పుత్రి చెన్నారెడ్డి, రెవిన్యూ బోర్డు సభ్యులు, చీఫ్ ఇంజనీర్లు, రైతు ప్రతినిధులు హాజరవుతారు.

హైదరాబాద్, విజయవాడ నదుల్లో నీటిమాలాలను, కొత్త సూచనలను కూడా ఈ సభలో పరిశీలిస్తారు.

భారత్‌పై ఒత్తిడికి పి. యల్. 480 సాధనం

అమెరికన్ పత్రిక వెల్లడి

న్యూయార్క్, అక్టోబర్ 11: కాశ్మీర్ వివాద పరిష్కారంలో శాంతిసాధన పాత్ర అమెరికా వహించక తప్పని పరిస్థితి ఏర్పడుతున్నదని, రెండు దేశాలను చర్చలకు ఒప్పించేటందుకై పి. యల్ 480 ఒప్పందం ద్వారా భారత్‌పైన, సైనిక సహాయం పేరిట పాకిస్తాన్ పైన ఒత్తిడి చేయటానికి యత్నించటం జరుగుతున్నదని క్రిస్టియన్‌సైన్స్ మానిటర్ పత్రిక నేడు వెల్లడించింది.

వచ్చే ఏడాది 60 లక్షల టన్నుల ధాన్యానికి ఒప్పందం కావాలని భారత్ కోరుతున్నదని వాషింగ్టన్ ప్రభుత్వం అందుకు నిరాకరిస్తున్నదనీ, భద్రతామండలి తీర్మానాలకు తలఒగ్గవలసిందిగా భారత్‌పై ఒత్తిడి చేయటం జరుగుచున్నదని ఆ పత్రిక వివరించింది.

వివిధరంగాలలో పాక్ యుద్ధ విరమణఉల్లంఘనసంఘటనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 : అక్టోబర్ 7 వ తేదీనుండి పాకిస్తానీయులు యుద్ధవిరమణను ఉల్లంఘించిన సంఘటనల వివరాలను ఈ క్రింది పట్టిక తెలియజేస్తుంది. ఈ పట్టికలో చూపిన వరుసక్రమం (వరాలు (1) లంగం (2) అక్రమించుకోకుండా లోనికి చొచ్చుకుని వచ్చిన సంఘటనలు (3) లోపలికి చొచ్చుకొనివచ్చి ఆక్రమించుకొన్న సంఘటనలు (4) గగనవీధి అతిక్రమణ (5) భారతీయ స్థావరాలపై కాల్పులు (6) గట్టిగుండు, గ్రామాల దహనం. (7) గ్రామాల లూటీ, పశువులు, ఆహారధాన్యాలు ముస్సగువాటిని ఎత్తుకుపోవడం. (8) పౌరులను వధించడం, పౌరులను, సాయుధ దళాల సిబ్బందిని ఎత్తుకుపోవడం. (9) ఇతర సంఘటనలు (10) మొత్తం యుద్ధవిరమణ సంఘటనలను తెలుపుకొనవచ్చు.

1	2	3	4	5	6	7	8	9	10
గుజరాత్	—	—	1	—	—	—	—	—	1
రాజస్థాన్	8	24	1	11	2	3	1	1	51
ఫజిల్కా	2	2	7	24	2	—	1	7	45
లాహౌర్	14	3	9	1	11	2	3	3	46
చాంబ్	2	2	6	15	15	—	—	3	43
సియాల్‌కోట	7	1	8	—	—	—	1	9	26
పూంచ్ జాంఘర్	3	1	—	7	—	—	—	4	15
భోజీపీర్—యారీ టిత్వాల్	—	—	—	9	—	—	—	4	13
కెరన్	1	—	—	9	—	—	—	1	11
	37	33	32	76	30	5	6	32	251

కాశ్మీర్ విభజన

ఇది ఒక్కటే పరిష్కారమని సెనేటర్ కూపర్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 12: కాశ్మీర్ సమస్యకు కాశ్మీర్‌ను విభజించటమే పరిష్కారమని సెనేటర్ జాన్ షెర్మన్ కూపర్ నిన్న యిక్కడ అన్నారు.

శ్రీ కూపర్ అభిప్రాయాలతో భారత్‌లో అమెరికా రాయబారిగా నుయేకారు.

కాశ్మీర్‌లో జన వాక్య సేకరణకు, భారత్ వ్యతిరేక ఉద్యమాన్ని బట్టి, సమస్యకు జనాభ్య సేకరణ పరిష్కారంగా కనిపించటం లేదని తాము భావిస్తున్నామన్నారాయన.

చైనా, టిబెట్ సరిహద్దుల వద్ద నున్న భూభాగంపై భారతీయులకు అదుపు ఉండేలాగా, కాశ్మీర్‌ను విభజించటమే సమస్యకు ఆత్యంతికపరిష్కార మన్నారు ఆయన.

దక్షిణ రాష్ట్రాలకు మైసూరునుండి విద్యుత్ సరఫరా

బెంగుళూరు, అక్టోబరు 11: పర్వతప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాలో కలిగిన యిబ్బందులనుండి బయటపడేందుకు ఆంధ్రప్రదేశ్, మద్రాస్, కేరళ రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసేందుకు మైసూరు ప్రభుత్వం మాత్రప్రాయంగా అంగీకరించింది.

ఆయా రాష్ట్రాలకు ఎంతెంత విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసినది ఏ ధరకై యివ్వవలసినది తదితర వివరాలు యిప్పుడు నిర్ణయం చేస్తున్నారు.

నాలుగు రాష్ట్రాల ప్రతినిధుల సమావేశంలో యీ నిర్ణయం ప్రకటించబడింది. ఈ సమావేశానికి ప్రణాళికా సంఘం సభ్యుడు ప్రొఫెసర్ ఎం. యస్. నాథన్ కూడా హాజరయినారు.

రాత్రుల సమయాలలో మైసూరు రాష్ట్రం 50, 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని యితర రాష్ట్రాలకు సరఫరా చేయగలిగిన స్థితిలో ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకరులతో చెప్పారు. తమ రాష్ట్రానికి యీ ఏర్పాటు కొంత యిబ్బంది కలిగించినప్పటికీ తమ ప్రభుత్వం తాత్కాలికంగా యిందుకు అంగీకరించింది అని ఆయన అన్నారు.

మద్రాసు గ్రిడ్‌ద్వారా ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు మైసూరునుండి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. ఇదివరకే ఆంధ్రలోని హిందూపూరునుండి కూడా మైసూరు విద్యుచ్ఛక్తిని ఆంధ్రకు సరఫరా చేయగలదని శ్రీ నిజలింగప్ప అన్నారు.

నుందురు చివరి వారంలో గాని, డిసెంబరు మొదటి వారంలోగాని మైసూరునుండి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికై మైసూరు, మద్రాసు లింక్ మార్గాన్ని త్వరగా గతిని నిర్మించాలని మైసూరు ప్రభుత్వం అంగీకరించినట్లు పి. దుబ్బయ్య. డి మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

ఈ సమావేశంలో మద్రాసు తరపున పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్ పాల్గొన్నారు. ఆంధ్ర, కేరళ రాష్ట్రాల తరపున ఆయా రాష్ట్రాల విద్యుచ్ఛక్తి సంస్థల అధ్యక్షులు పాల్గొన్నారు.

అమెరికా, బ్రిటన్ల వైఖరి శోచనీయం

భారత ఉపమంత్రి దినేశ్ సింగ్ విమర్శ: రష్యా, మలేషియాలకు ప్రశంస

కౌలాలంపూర్, అక్టోబర్ 11: భారత్—పాకిస్తాన్, పోరాటం విషయంలో అమెరికా బ్రిటన్‌ల వైఖరి పట్ల భారత్‌విదేశ వ్యవహార శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడు తమ నిరసనను, నిరాశాభావాన్ని వ్యక్తపరిచారు. రష్యా, మలేషియాలు అవలంబించిన వైఖరిని ఆయన ప్రశంసించారు.

శ్రీ దినేశ్‌సింగ్ నేడిక్కడ పత్రికాప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ. బ్రిటన్ నిర్ణయించిన సూత్రాలకు అనుగుణంగా కాశ్మీర్ భారత్‌లో విలీనమైనదన్న వాస్తవాన్ని గుర్తించటంలో బ్రిటన్‌వైఫల్యం అర్థంచేసుకోవలసి అన్నారు.

"ప్రస్తుత సంఘర్షణలో పాకిస్తాన్‌ను బాహాటంగా సమర్థించటంలో బ్రిటన్‌కు నిజాయితీ లేదని స్పష్టపడుతున్నది" అని ఆయన అన్నారు.

భారత్ వాదాన్ని బ్రిటన్ ఏ మాత్రం సమర్థించటం లేదు. దానికితోడు బ్రిటిష్ ప్రధాని విల్సన్ పాక్ వాదాన్ని సమర్థిస్తూ భారత ప్రధానికి లేఖ వ్రాయటం దురదృష్టకరం.

తాము ఇస్తున్న సైనిక సహకారాన్ని పాకిస్తాన్‌కు భారత్‌కు వ్యతిరేకంగా వినియోగించబోతున్న హామీని అమెరికా అమలు జరపలేకపోవటం భారత్‌కు నిరుత్సాహం కలిగించింది అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఇటీవల పోరాటంలో నిషిద్ధ పద్ధ ఆయుధాలను ఏ దేశమైనా భర్తీ చేయడం స్నేహవిరుద్ధమైన చర్యగా భారత్ భావిస్తుందని ఆయన అన్నారు.

కాశ్మీర్ భారత్‌కు చెందినదనేవిషయంలో అమెరికాలో వాస్తవిక దృక్పథం ఏర్పడుతున్నది. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని రష్యా మొదటినుంచి చెపుతూనే వచ్చింది. మేము కొన్ని నిర్ణయాలకు వచ్చాము. మలేషియా కూడా అదే అభిప్రాయంలో ఉన్నది.

"ఇది మతయుద్ధం కాదు" అని మన ఉభయ దేశాలు భావిస్తున్నాయి.

వంశధార ప్రాజెక్టు సమూనా అంచనాలలో మార్పు

4వ ప్రణాళికలో అమలు: రాష్ట్రప్రభుత్వ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12—దేశంలో ఆహార ధాన్యాల లోటు దృష్ట్యా వంశధార ప్రాజెక్టును శీఘ్రంగా అమలు చేయవలసి ఉన్నదనీ, అందువల్ల ఈ ప్రాజెక్టుకు సాంకేతిక పరిపాలనా అనుమతులను వెంటనే ఇవ్వవలసిందనీ కేంద్ర జల విద్యుత్ శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును రాష్ట్ర శాసన సభలో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గొలు అప్పన్న కోరారు.

శ్రీ అప్పన్న ఇటీవల ఢిల్లీలో శ్రీ రావును కలిసికొని ఈ విషయం చెప్పారు.

తాము మరల హైదరాబాదు వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టును గురించి రాష్ట్ర ముఖ్యమంత్రితో సంప్రదిస్తామనీ, ఈ ప్రాజెక్టు వల్ల అత్యంత ప్రయోజనం గలదని తమకు తెలుసునని శ్రీ అప్పన్నకు శ్రీ రావు చెప్పినట్లు తెలుస్తోంది.

ఈ ప్రాజెక్టు నిర్వహణసాంకేతిక పరిపాలనా అనుమతులు లేక ఆగిపోలేదని, దీనికి అవసరమైన ధనం ప్రధాన అడ్డంకిగా ఉన్నదని శ్రీరావు చెప్పినట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు సమూనాను, అంచనాలను సరిదిద్దుతున్నదని, దీనివివరిగినవెంటనే కేంద్రప్రభుత్వానికి పంపగలరని, ఈ ప్రాజెక్టును మూడవ ప్రణాళికలోకాక నాలుగవప్రణాళికలో అమలు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం సూచించిందని ప్రాజెక్టు సాంకేతిక మంజూరు యిచ్చే డైరెక్టరు, ప్రాజెక్టు డైరెక్టరు తెలిపినట్లు తెలుస్తోంది. వర్గాలు ఉటంకించాయి వార్త పంపారు.

లేహ్‌ఖ్ కనుమ నుంచి చైనీస్ ఉపసంహరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 11: ఉత్తరప్రదేశ్—టిబెట్ సరిహద్దులోని లేహ్‌ఖ్ కనుమనుంచి చైనీస్ అతిక్రమణదారులు ఉపసంహరించు కొన్నట్లు కనిపిస్తున్నదని అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

ఈ ప్రాంతంలో చైనీస్ సైనికులు శనివారం నాడు అతిక్రమణ జరిపి భారత గస్తీదళంపై కాల్పులు జరపటంవల్ల చైనా ప్రభుత్వానికి భారత్ నిన్న నిరసనతెలిపింది.

భారత్‌తో సుఖాముఖి చర్చలద్వారా వివాదపరిష్కారం

పాకిస్తాన్‌కు రష్యా స్పష్టీకరణ

న్యూయార్క్, అక్టోబర్ 11: భద్రతా మండలిలోని నాలుగు అగ్ర రాజ్యాల ఉపమంత్రులు నాలుగు అగ్ర రాజ్యాల ఉపమంత్రులు సంఘం భారత్— పాక్ సంఘర్షణ పరిష్కారానికి తగిన యంత్రాంగాన్ని తాము అంగీకరించడానికి సోవియట్ యూనియన్ పాకిస్తాన్‌కు స్పష్టీకరించినట్లు వాషింగ్టన్ పోస్టుపత్రిక రాయబారి విలేఖరి అధికార ప్రాజెక్టు డైరెక్టరు తెలిపినట్లు తెలుస్తోంది.

పాక్ అతిక్రమణ

(1 వ పేజీ తరువాయి)

విమానాలు, 5137 మంది సైనిక సిబ్బందిని కోల్పోయింది.

"పాకిస్తాన్ విజయం సాధిస్తామని తన ప్రజలకు యిచ్చిన హామీలు విఫలమయ్యాయి. దానితో తమ సైన్యాలు భారతభూభాగంలో పెక్కు ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నవనే అభిప్రాయం తన ప్రజలలో కలుగ జేసేందుకు ప్రయత్నిస్తున్నది. అయితే పాక్ సైన్యాలు అలా స్వాధీనం చేసుకోలేదు. భారత భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నామనే వాదన కోసం యుద్ధ విరమణ తర్వాత వీలుగా ఉంటుందని, అప్పుడు వివిధ రంగాలలో ఎన్ని మానాలు కలుగ కుండా దాయటం చేయవచ్చునని చూస్తోంది.

"ఆ విధంగా యుద్ధ విరమణ ఒప్పందం తర్వాత రాజస్థాన్‌లోకి పాకిస్తాన్ భారీ ఎత్తున దుండగులను పంపడం ప్రారంభించింది. భారత్ 150 చదరపు మైళ్ల పాక్ భూభాగాన్ని స్వాధీనం చేసుకుని ఉండగా పాకిస్తాన్ ఒక్క భారత్ వారీని (రాజస్థాన్‌లోది) మాత్రమే స్వాధీనం చేసుకున్నది. రాజస్థాన్‌లోని ఇంకే ప్రాంతం పాక్ ఆధీనంలో లేదు. పాకిస్తాన్ సాయుధ దుండగులను, సైన్యాలను పంపి రాజస్థాన్‌లోని భారత్ భూభాగాన్ని స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నించగా వారిని భారత్ పోలీసులు తరిమివేశారు.

"యుద్ధ విరమణ తర్వాత ఈ నెల 25 తేదీన గాజ్రా రోడ్డు సెక్టరుకు 8 మైళ్లలో పట్టుబడ్డ పాకిస్తాన్ కమాండర్‌ను, సమితి పరిశీలకుల సమక్షంలో అప్పగించారు.

యుద్ధ విరమణ తర్వాత గాజ్రారోడ్‌కు వాయవ్యంగా ఎనిమిది మైళ్ల దూరంలో ఉన్న జోగిబెర్రాను తాము పట్టుకున్నట్లు పాక్ సైన్యాధికారి 1965 అక్టోబర్ 2 వ తేదీన సమితి పరిశీలకుల సమక్షంలో అంగీకరించారు.

సెప్టెంబర్ 24 వ తేదీన పాకిస్తానీ దళాలు పంజాబ్ రంగంలోని ఫజల్కా ప్రాంతంలో భారత భూభాగాన్ని ఆక్రమించుకున్నవి. 25 వ తేదీన 1100 మంది సైనికులు, టాంకులతో పాకిస్తాన్ పెద్ద ఎత్తున దాడి జరిపింది.

భక్కర వద్ద స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ గస్తీ దళం పాక్ దేశపు గస్తీగా ప్రవేశించింది. ఈ సంఘటనలో 60 మంది పాకిస్తానీలు మరణించారు. 11 మంది భారత సైనికులు మృతి చెందారు. 55 మంది కనబడటం లేదు.

సమితికి ఫిర్యాదులు చేయబడినప్పటికీ భారత భూభాగం పై పాకిస్తాన్ అతిక్రమణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నవి. ఈ ప్రాంతంలో గ్రామాలు తగలబెట్టటం, ఇళ్లు పడగొట్టడం మున్నగు చర్యలు కూడా పాక్ దళాలు చేస్తున్నవి.

జమ్మూరంగంలో సెప్టెంబర్ 25 న పాకిస్తాన్ మన స్థావరాలన్నిటినీ చేజిక్కించుకోడానికి యత్నించింది. సెప్టెంబర్ 27 న రాత్రి తెమ్మరకరన్ సెక్టరు దాడిచేయబడింది. ఈ రంగంలో సెప్టెంబర్ 25, అక్టోబర్ 5 వ తేదీల మధ్య పది గ్రామాలకు పాక్ దళాలు నిప్పు పెట్టినవి.

లాక్ రంగంలోఇబోగిల్ కాల్వకు తూర్పు గట్టున తాము కోల్పోయిన స్థావరాలు రాబట్టుకోడానికి పాకిస్తాన్ తన యత్నాలను కొనసాగిస్తున్నది. గగన పరిధి ఉల్లంఘనలవంటి కవ్వింపు చర్యలకు తలపడుతున్నది.

సియాల్‌కోట రంగంలో పాక్ దళాలు తాము కోల్పోయిన స్థావరాలు రాబట్టుకోడానికి విఫలయత్నం చేసినవి. సియాల్‌కోట సర్గోధా రైల్వే లైను తిరిగి తమ ఆధీనంలోకి తెచ్చుకోడానికి వారు పలుసార్లు చేసిన యత్నాలు విఫలమైనవి.

చాంబ్ రంగంలో పాకిస్తానీ దళాలు ముదోవర్ వాలీనుకి తూర్పుగల కరిధార్ పంతు పైపు ధాటుకొని రావడానికి యత్నించినవి. సెప్టెంబర్ 28 న మన స్థావరాలు రెంటి పై పాక్ దళాలు దాడి చేసినవి. పాక్ అతిక్రమణలను గురించి సమితి పరిశీలకులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

పాకిస్తానీ దళాలు నాట్లిబాక్, జాదా, జిరి, పుర్సాల్, బాకర్‌వాల్, ధాంజా, తిరిపాలు, దల్వాల్, జమ్రియన్, చాంబ్, పంజ్‌వాలా, సుక్రాన్, జేలా, పండితియాలా గ్రామాలకు నిప్పు పెట్టినవి.

పశ్చిమవాడలో పౌరరక్షణ శిక్షణకోర్సుకు రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ బలరామిరెడ్డి గత శనివారంనాడు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో అగ్నిప్రమాదం విన్యాసాన్ని కనబరిచి చేసినప్పటి దృశ్యం

ఏ జెంట్లు కావలెను

రోమన్ కాయిటు వర్క్స్ వారు ఉత్పత్తి కావలెను. అర్జీ పెట్టుకోవలెను. జీతము లాభదాయకము. ఉచిత శాంపిళ్లు ప్రాంత ఎం.

Roman knitting Works (Regd)
Ludhiana—20

టెండర్ అమ్మకం వాయిదా నోటీసు

తేది 13-10-65 ఉ. 8-30 గం.కు జరుగవలసిన టెండరుగా లేని యంత్ర సామగ్రులు పగ్గాల వేలము అమ్మకము వాయిదా వేయబడినది. ఎం. మూర్తియ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. బి. పి. సివిల్ డివిజన్, తుంగభద్రాదామ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చే గ్యారంటీ పొందిన డిబెంచర్లు

ది ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ లి॥

3—4—441/448, బర్కట్‌పురా, హైదరాబాద్—27 (ఆంధ్రప్రదేశ్)

సెల్ : 41612 తంతి : "ANMORBANK"

డైరెక్టరులు : శ్రీ కె. వెంకటరెడ్డి, బి. ఏ., (ఎం. పి.)

చెల్లింపు మూలధనం ... రు. 180 లక్షలు
రిజర్వునిధి ... రు. 54 లక్షలు

XXX సీరీస్ డిబెంచర్లు

సీరీస్	కాలము	మొత్తము	వడ్డీరేటు	జారీచేయబడువిలువ
I	8 సం.లు	రు. 75 లక్షలు	5.25%	99.50 శాతం
II	10 సం.లు	రు. 75 లక్షలు	5.75%	98 శాతము

సబ్‌స్క్రిప్షన్ 11—10—1965 తెరవబడి 16—10—1965 తేదినమూసివేయబడును. రెండు సీరీసులకు కనీసం రు. 150 లక్షల రూపాయల మొత్తము పబ్లిక్ సబ్‌స్క్రైబ్ అయినట్లైన వెంటనే గాని యెయిలంటే నోటీసు యివ్వకనే సబ్‌స్క్రిప్షన్ మూసివేయబడును.

ఈ డిబెంచర్లు :

(1) లక్షలు మరియు వడ్డీలు తిరిగి పూర్తిగా చెల్లించుటలో యెట్టి పరతులు లేకుండగనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువే పూచీ యివ్వబడినవి.
(2) ఇవి ట్రస్టీ సెక్యూరిటీలు మరియు ఇన్‌స్యూరెన్సు అక్టు, బ్యాంకింగ్ కంపెనీల అక్టు ప్రకారము ట్రస్టీలకు సెక్యూరిటీలు.
(3) ప్రాంతీయ టాక్సులు కట్టి నట్టు మినహాయింపబడినవి.
(4) డిబెంచర్లు హోల్డర్లు వర్తమానము స్టాంపు డ్యూటీ నుండి మినహాయింపబడినవి, మార్పులు చేయబడినచో దాన్ని మార్పు జరుపుటకు చెల్లించ నవసరములేదు.
(5) ఈ డిబెంచర్లు కలిగియుండుకొనుటకై బ్యాంకువారిచే సింకింగ్ ఫండ్ ఏర్పాటు చేయబడును.

పూర్తి సెక్యూరిటీలు కలిగియున్నవి కనుక ఇవి ట్రస్టీలు, హైదరాబాదు, మద్రాసు లేక బొంబాయిలో గల యే బ్యాంకు వారి గాని బ్రాంచులు లేక సెక్యూరిటీ వంటివిగాను, ఇతర వివరములు, దరఖాస్తు ఫారములు కార్యదర్శి వద్ద నుండి గాని లేక బ్రాంచుల వద్ద నుండి గాని పొందవచ్చును.

ఎం. దత్తాత్రేయులు, సెక్రటరీ.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు

ఎగువసీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు

టెండరు నోటీసు నెం. 10/65-66

ఈ దిగువ సూచించిన పనులకుగాను సీలువేసిన టెండర్లను ఎగువసీలేరు సూపరింటెండింగు యింజనీరు, సీలేరు, విశాఖపట్నం జిల్లా వారు 6—11—65 తేది మధ్యాహ్నం 3—30 గంటలవరకు రిసీవ్ చేసెదరు. టెండర్లు అదేరోజు సా. 4—00 గంటలకు తెరువబడును.

పనిపేరు	కంట్రాక్టు మొత్తం	దరావత్తు సొమ్ము	పనిపూర్తిచేయ వలసినకాలం	కంట్రాక్టు రకము	టెండరు సెట్టు ఖరీదు
సీలేరు డామును మట్టగుడ్డెదేవులు.	రూ. 6.27లక్షలు	రూ. 15,675	6నెలలు	కె2	రూ పై 10—50

ఇరా:— రు. 50,000/—కి యింజనీరు (ప్రాజెక్టు & వర్క్స్) వారి ఖాతాలో జమకట్టి బాండు ప్రామిసరీ నోటు టెండర్లు కంట్రాక్టు పెత్తములో 1% ఫీజుకట్టి డిపాజిట్ చేసి వాటిని.

టెండరు సెట్టు 12—10—65 తేది తరువాత ఎగువసీలేరు సూపరింటెండింగు యింజనీరు, ఎగువసీలేరు వారి ఆఫీసు నుండి పై పేర్కొనబడిన టెండరు సెట్లు ఖరీదుచెల్లించి పొందవచ్చును. టెండరు సెట్టు ఖరీదు యే పరిస్థితులలోను వాపసు చెయబడదు టెండరు సెట్టు ఖరీదు చెయుటకు దరఖాస్తు సెట్టుకును అఖరు తేది 4—11—65 టెండరు సెట్టు ఖరీదు డ్రాఫ్టు బ్యాంకులో గాని, గవర్నమెంట్ సబ్ ట్రెజరీలో గాని ఎలాగా చెల్లించి ఈ క్రింది ఖాతాలో జమకట్టవలెను.

"P. W. III. Other remittances — Receipts on account of the Superintending Engineer, Upper Sileru Hydro Electric Scheme, Sileru, Visakhapatnam District."

టెండరు సెట్టు ఖరీదు ఈ ఆఫీసులో కూడా కట్టవచ్చును.

(సం) మహమ్మద్ హుస్సేన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు.

టెలిగ్రాములు : "SEELENGER" } CHINTAPALLI, VISAKHAPATNAM

గుండె జలుబును వెంటనే పోగొట్టుకోండి
అమృతాంజనం
పైనేరాసి త్వరగా గుణాన్ని పొందండి
అమృతాంజన్ బాధా నివారిణి నిరపాయకరంగా శీఘ్రంగా గుండె జలుబుకి సాధారణ జలుబులకు అమోఘంగా గుణాన్ని కల్గించడానికి 10 రకాల ఔషధాలు చేరిన మందు. కంఠదొప్పులకు, తలనొప్పికి, దెబ్బలకు కూడా అమృతాంజన్ అమోఘంగా పనిచేస్తుంది. కొంచెం కొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది మీ పటుంబానికంతా. అవసరానికెప్పుడూ అందుబాటుగా అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధిని పొందిన నమ్మకమైన గృహ ఔషధం.
అమృతాంజన్ తెప్పల జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు
అమృతాంజన్ ల



రక్షణశాఖమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిమోనదళాధిపతి ఎయిర్‌మార్షల్ అర్జున్‌సింగ్‌తోబాటు ఈనెల 8 వ తేదీ ఉదయం పాల్వాలా విమానదళ కేంద్రాన్ని చూచి, ఇటీవలి పోరాటంలో సాహసకృత్యాలకు అవార్డులు పొందిన వైమానికులను కలుసుకున్నారు. ఎడమ నుంచి ఫ్లైట్ లెఫ్టినెంట్ ఎ. కె. మజుందార్ [వీరచక్ర], ఫ్లైట్ లెఫ్టినెంట్ పి. పింగ్లే [వీరచక్ర], ఫ్లైట్‌లెఫ్టినెంట్ డి. ఎస్. టాతార్ [వీరచక్ర], ఫ్లైయింగ్ ఆఫీసర్ వి. కె. వేదా [వీరచక్ర], రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్, ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్, వింగ్ కమాండర్ భరత్‌సింగ్ [వీరచక్ర], ఫ్లైయింగ్ ఆఫీసర్ ఎ. ఆర్. గాంధి [వీరచక్ర].

మరి రెండు దశాబ్దాలలో స్వయం సమృద్ధి

— అశోక్ మెహతా అభిభాషణ

న్యూఢిల్లీ, అక్టోబరు 12:

మరో 15, 20 సంవత్సరాలలో భారత్ దాదాపు అన్ని రంగాలలోనూ స్వయం సమృద్ధిని సాధించగలదని, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా నిన్న యిక్కడ అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఫలితాలు చేయటానికి అవస్థం అవుతుంటుంది, అయితే ఫలితాలు చేయటం జరిగితే తర్వాత సత్వరం చెప్పుకోదగ్గ విజయాలు సాధించ బడతవని అయన చెప్పారు.

కైరోనుని అవార్డుతులని ఏర్పాటు చేసిన 'అచీవర్' సమావేశంలో లక్నోలో ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రసంగిస్తూ శ్రీ మెహతా పై విషయాలు చెప్పారు.

ప్రపంచంలో సామ్యవాదం, సామ్రాజ్యవాదం స్వరూప స్వభావాలు మారిపోతున్నవని శ్రీ మెహతా అన్నారు. ప్రజాస్వామ్యంలో సమ్మతం లేదని ప్రపంచంలో ఎవరూ యిప్పుడు అనలేరన్నారు.

మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం. సి. సెతల్వాడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనగలగాలంటే, ప్రజలు సంకుచిత దృక్పథాన్ని వదిలేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి చేయటంలో ఫ్రీడంలకు, పత్రికలకు గుర్తులేనంత బాధ్యతఉన్నదన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత్ ఆయుధ శక్తిని పెంపొందించుకోవాలని డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీ అన్నారు.

చెలరేగిన మతాలు, దేవభక్తియుత, ప్రజాస్వామ్య శక్తులను సహకరించి, మత ప్రచారాన్ని ఏమార్చాలని, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయాలని(...వాలు) కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రణదివే రావు అన్నారు. దేశ రక్షణ నిబంధనల క్రింద అరెస్టులు, ఎలనిచేత లాగి పెట్టాలన్నారు.

ఆసియా మంచి సామ్రాజ్య వాదమను కట్టి కట్టి తరిమి వేస్తే తప్ప, ఆసియా దేశాల స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి రక్షణ లేదని అయన చెప్పారు.

మలావీపై చైనా కన్ను

హేస్టింగ్ బండా ఆరోపణ

బ్లాంటైర్, అక్టోబరు 11:

తమ ఏజెంట్లు అధికారంలోకి వచ్చేటట్లు చేసి తద్వారా మలావీ దేశాన్ని వశపర్చుకోవాలని చైనా ప్రభుత్వం చేస్తున్నట్లు మలావీ ప్రధాని డా. హేస్టింగ్స్ బండా ఆరోపించారు.

మలావీకి ఉన్న భౌగోళిక ప్రాధాన్యతవలన చైనా యీ దురాగతానికి పూనుకొన్నదని మలావీ రేడియోలో ప్రసంగిస్తూ డా. బండా ప్రకటించారు.

"మలావీ అతి ప్రాధాన్యమైన ప్రాంతం. అందుచేతనే తమ ఏజంటుంగల మాజీ విదేశాంగ మంత్రి బ్యుమేను అధికారంలోకి తెచ్చి యీ దేశాన్ని కబళించివేయాలని చైనా ప్రయత్నాలు చేస్తున్నది." అని డా. బండా అన్నారు.

గత సంవత్సరం ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం వలన బర్తరఫ్ చేయబడిన అర్గురు మంత్రులలో శ్రీ బ్యుమే ఒకరు. ఈ మంత్రులలో మంత్రికరయిన శ్రీ హెన్రీ బిపెంబర్ యిప్పుడు అమెరికాలో రహదారి కొంటున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ బిపెంబర్‌ను మలావీలో అధికారంలోకి తేవటానికి అమెరికా ప్రయత్నిస్తున్నట్లు గాలివార్తలు వస్తున్నాయని కూడా డా. బండా అన్నారు.

ఇటీవల ఉత్తర మలావీలో జరిగిన సంఘర్షణల తెర వెనుక చైనీయులు ఉన్నట్లు కూడా డా. బండా ఆరోపించారు.

"ఈ దేశాన్ని శ్రీ బ్యుమే చేత పరిపాలింపచేయాలని చైనీయులు తొందర పడుతున్నారు. లంచుచేత వారు తుపాకులు యిస్తూ, తిరుగుబాటుదారులకు ధన సహాయం చేస్తున్నారు.

"సెడెగ్, కన్యాబా, అల్బీరియాలలో 80 మందికి చైనా శిక్షణ యిచ్చింది. ఇప్పటికీ మలావీలో కొంతమంది తిరుగుబాటుదారులు ఉన్నారు. రాబోవు కాలంలో అతిక్రమణదారులు విశేషంగా ఏర్పడ ఆవకాశం ఉన్నది.

"ఇప్పుడు మనము ఎదుర్కొనవలసింది బ్యుమేను కాదు. అయితే మేరాలోండి తతరంగ సిద్ధిస్తున్న చైనీయులను మనం ఎదుర్కోవాలి" అని శ్రీ బండా తమ ప్రసంగంలో అన్నారు.

"విదేశీ దురాక్రమణకు ప్రజలను గురిచేయలేం"

హరార్ సైనిక అకాడెమీలో రాష్ట్రపతి ప్రకటన

హరార్ (ఇథియోపియా) అక్టోబర్ 12:

తన ప్రజల సుస్థిరత్వాన్ని పరిరక్షించుకొనే బాధ్యత ప్రతి దేశం మీద వున్నదని, అంతరంగిక సంక్షోభానికి గాని, విదేశీ దురాక్రమణకు గాని, వారిని అది గురి చేయజాలదని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

తమతో మాటాడుతూ విధ్వంసం చేసే శక్తి మనిషికి రావడంతో ప్రలయేళం, ఆత్మరక్షణ బాధ్యతను విశ్వహిస్తున్నదని అయన చెప్పారు.

ఇక్కడి హెయిలీ సెలాసీ సైనిక అకాడెమీ పట్టప్రదానోత్సవ సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, ఇథియోపియా, భారత దేశాల మధ్య సహకారానికి ఈ అకాడెమీ శాశ్వతమైన నిదర్శనమని పేర్కొన్నారు.

ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

"ఒకరొకై ఒకరు ఆధారపడడం ఈ యుగంలోని ప్రముఖ విశేషం. భారత్, ఇథియోపియాల మధ్య ప్రస్తుతం ఇలాంటి సంబంధమే వున్నది. ఏకాకిగా వుండే సిద్ధాంతానికి పూర్తిగా కాలదోషం పట్టింది." అని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ఇంజనీరింగ్‌లోను, వైద్యశాస్త్రంలోను హరార్ అకాడెమీకి భారత్‌తో రెండు స్కాలర్‌షిప్‌లను ఏర్పాటు చేసినట్లు అయన ప్రకటించారు. సైనిక వ్యవహారాలలోను, విద్యా విషయాలలోను ప్రజ్ఞ చూపిన వారికి బహూకరించే నిమిత్తం రెండు ట్రాఫీలను ఇవ్వగలమని అయన తెలిపారు.

చక్రవర్తి హెయిలీ సెలాసీ ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వం ఈ సైనిక అకాడెమీ ఏర్పాటు చేసినప్పటినుంచి, అకాడెమీలో పని చేస్తున్న భారతీయ అధికారుల కృషి ప్రశంసనీయమైనదని అన్నారు. ఈ రంగంలో సహకారంవల్ల భారత్—ఇథియోపియాల స్నేహ గణనీయంగా అభివృద్ధి చెంది, పటిష్టమైనదని అయన చెప్పారు.

సైనిక అకాడెమీలో నిన్న పట్టాలు స్వీకరించిన వారిలో 16 మంది నైజీరియన్లు కూడా వున్నారు. వారిలో అందరికంటే అధికవయస్కుడైన ఒక కాడెట్‌ను ఈ సంవత్సరపు ఉత్తమ కాడెట్‌గా పరిగణించి "స్వోర్డ్ ఆఫ్ ఆనర్" బహుమానాన్ని యిచ్చారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ హరార్‌నుంచి బయల్దేరి వెళ్ళుముందు, నగరమేయర్ ఆయనకు బంగారు, వెండి లోహాలతోను, దంతంతోను చేయబడిన నగరం చిహ్నాల జ్ఞాపికలు సమర్పించారు.

coal—cloth

పండుగకు పసందైన విందు

కాటన్ మరియు కలర్‌ఫాస్ట్ వీరియ, గ్లామర్‌ప్రింట్స్, బ్యూటీప్రింట్ మరియు ఎల్లర వీరియ, కాలికోస్ మరియు కాలిమస్లిన్‌ప్రింట్స్, పెరికాటన్ సూటింగులు మరియు షర్టింగులు, ప్రింటెడ్ డ్రస్సు మెటీరియల్స్, పిల్లల మరియు కోటింగులు.

కాళేశ్వరరావు రోడ్డు, విజయవాడ-2



కాఫీకి ముఖ్యం తాజా

కాగా తాజా కావాలంటే

బ్రూక్ బాండ్ కాఫీ

ఒక్కటే మీరు ఎన్నుకోవలసింది!

సీలుచేసిన వాటిలో వుండే కాఫీ పొడిని మాత్రమే ఎందుకు వాడాలి? కాఫీ గింజలు వేయించి, పొడి చేసిన తర్వాత, అది మీ దగ్గరకి వచ్చేసరికి దాని తాజాదనం పోవచ్చు. అందుచేతనే చాలామంది ఇప్పుడు బ్రూక్ బాండ్ కాఫీనే ఎంచుకుంటున్నారు. తాజాతనం, కమ్మని రుచి, వాసనలో కొత్త ప్రమాణాలను ఇది సాధించింది. దీనికి కారణం ఏమిటి? ఏరి ఏరి మేలిరకం కాఫీ విత్తులనే వేయించి, శాస్త్రీయ పద్ధతులపై పొడిచేసి, అది పెచ్చుపెచ్చుగా వుండగానే దాని వాసన గానీ, తాజాతనంగానీ, రుచిగానీ తగ్గకుండా వుండగలందులకై గాలి దూరని డబ్బాలలో సీలుచేస్తారు.

ఇప్పుడే బ్రూక్ బాండ్ కాఫీని ప్రారంభించండి. సర్వదా తాజాగాను, రుచికరంగాను వుండే కాఫీ పేరించండి.

తాజాతనం, కమ్మని రుచి, వాసన అచ్చంగా వుండేదే బ్రూక్ బాండ్ కాఫీ.

Hensans 2 BBC-95_TM

శుభాకాంక్షలకు మరియు బహుమానాలకు సమయం

ఇది బహుమానాలు ఇచ్చి పుచ్చుకొనే సమయం. ఆ బహుమానం ఏళ్ల తరబడి ఆనందంగా, అపురూపమైన జ్ఞాపక చిహ్నంగా ఉండాలంటే ఫిలిప్స్ రేడియోకంటే మించినది ఇంకొకటి లేదు.

రేడియో సాంకేతిక వ్యవస్థలో దశాబ్దాలుగా ప్రపంచమంతటా పరిశోధనలుచేసి సంపాదించిన అనుభవము. పనితనము యొక్క ఫలితమే ప్రతి ఫిలిప్స్ రేడియో! అది చేతి కనువైన పోర్టబుల్ కానివ్వండి, ట్రాన్సిస్టర్ మోడల్ కానివ్వండి, లేక మెయిన్సు రేడియో కానివ్వండి. ప్రతి తరగతియందు పనిలోనూ మరియు అలంకరణలోనూ, మీ అభిరుచులకు అనువైన ఫిలిప్స్ సెట్టు లభ్యమవుతుంది. మన్నికకు ఫిలిప్స్‌ను ఎన్నుకోండి.



ఫిలిప్స్ హ్యూమ్ట్రో B4CA37A/01
అద్భుతమైన వాల్‌నట్ కేబినెట్ పురుషుల ప్రసారపు హెచ్చుతగ్గులు వేరువేరుగా గుర్తించుటకొరకు "బైయాంప్లీ" ఏర్పాటు. రెండు లౌడ్‌స్పీకర్లు. ఎక్కువ పార్టు వేవ్ స్టేషన్లు విసరుటకు బ్లైండ్ స్ప్రెడింగ్. బ్యాండ్ విడ్తు కంట్రోల్ M.W మరియు S.W. కొరకు అంతర్నిర్మితమైన ఏరియల్స్. ఎకప్ కనెక్షను. 7 వాల్వులు. 6 వేవ్-బ్యాండ్లు. ధర: రూ 898/-*

ఫిలిప్స్ పాప్యులర్
B1CA37U
కాంపాక్ట్ 2 బ్యాండ్ల సెట్టు. 4 వాల్వులు. 2 వేవ్-బ్యాండ్లు. ఎ.సి/డి.సి మెయిన్సుకు.
ధర: రూ 125/-
(స్థానిక పన్నులు అదనం)

ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ పిక్టోనా
B2CA49T
అలంకరణీయముగా రంగువేసిన ఫిలైట్ కేబినెట్ చేతితో పట్టుకొనుటకు అనువైన ఏర్పాటు. అంతర్నిర్మితమైన బ్యాటరీ చార్జర్ కలదు. 2 వేవ్-బ్యాండ్లు. 6 ట్రాన్సిస్టర్లు. 2 డయోడ్లు.
ధర: రూ 298/-* బ్యాటరీ చార్జీలు అదనం.



ఫిలిప్స్ మైనర్
B4CA47A
అందాలొలికించే నల్లని ఫిలైట్ కేబినెట్. సుదీర్ఘమైన హైవోల్ట్ టోన్ కంట్రోల్. 2 పాకెట్సు బ్యాండ్ స్విచ్. ఎకప్ కనెక్షను కలిగి M.W. మరియు S.W లకు అంతర్నిర్మితమైన ఏరియల్స్. 6 వాల్వులు. 4 వేవ్-బ్యాండ్లు.
ధర: రూ 415/-*



ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ మైనర్
B4CA49T
ఆకర్షణీయమైన ఫిలైట్ కేబినెట్. బ్యాండ్ స్విచ్‌తో సుదీర్ఘమైన హైవోల్ట్ టోన్ కంట్రోల్. రయల్ లైటు. ఎకప్ కనెక్షన్. M.W. మరియు S.W. లకు అంతర్నిర్మితమైన ఏరియల్స్. 7. ట్రాన్సిస్టర్లు. 2 డయోడ్లు. 4 వేవ్-బ్యాండ్లు.
ధర: రూ 415/-* బ్యాటరీ చార్జీలు అదనం.

ఫిలిప్స్ ఫిలెట్టా సూపర్
B3CA47U
రెండు అరటు గలిగి సున్నితముగా రంగు వేయబడిన కేబినెట్ చేతితో పట్టుకొనుటకు అనువైనది. హై ఎలక్ట్రికల్ టోన్ షుట్. 5 వాల్వులు. 3 బ్యాండ్లుగలిగి ఎ.సి/డి.సి మెయిన్సుకు.
ధర: రూ 325/-*



ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ పోర్టబుల్
L4CA38T/01
కేబినెట్ హెరల్‌పలె అన్ని హంగులూ కలిగిన ఒక్కనాలెక్కు పోర్టబుల్ సెట్టు. పీనులనించైన ధ్వని. 7 ట్రాన్సిస్టర్లు. 2 డయోడ్లు. 3 వేవ్-బ్యాండ్లు.
ధర: రూ 415/-* బ్యాటరీ పరికరు బెదర్ కేసు చార్జీలు అదనం.



ఫిలిప్స్ మేజర్ B5CA37A
స్లీక్ డాషిబోర్డు డయల్. అధునాతనమైన లోలైను కేబినెట్. ఇరుప్రక్కలా అమర్చిన రెండు లౌడ్‌స్పీకర్లు నిండుతనం చేకూర్చే శ్రావ్యమైన శబ్దప్రసారాన్ని చేస్తాయి. "సూపర్ స్ప్రెడ్" అనబడు ట్యూనింగ్ కండెన్సర్ స్వచ్ఛమైన బ్యాండు స్ప్రెడ్‌లాగ పనిచేస్తుంది. M.W. మరియు S.W. లకు అంతర్నిర్మితములైన ఏరియల్స్‌తో. 6 వాల్వులు. 4 వేవ్-బ్యాండ్లతో ఎ.సి. మెయిన్సుకు.
ధర: రూ 645/-*

ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ ఏస్ B5CA49T/01
స్లీక్ డాషిబోర్డు డయల్ గలిగి. అధునాతనమైన "లోలైన్" కేబినెట్. ఇరుప్రక్కలా అమర్చిన రెండు లౌడ్‌స్పీకర్లు నిండుతనం చేకూర్చే శ్రావ్యమైన శబ్ద ప్రసారాన్ని చేస్తాయి. "సూపర్ స్ప్రెడ్" అనబడు ట్యూనింగ్ కండెన్సర్ స్వచ్ఛమైన బ్యాండు స్ప్రెడ్‌లాగా పనిచేస్తుంది. 2 అంతర్నిర్మితములైన ఏరియల్స్. 7 ట్రాన్సిస్టర్లు. 2 డయోడ్లు. 4 వేవ్-బ్యాండ్లు.
ధర: రూ 665/-* బ్యాటరీ చార్జీలు అదనం.

ఫిలిప్స్ ఏంటిన్నా
సుస్పష్టమైన ధ్వనికై ఆదర్శవంతమైన ఫిలిప్స్ ఏంటిన్నా లాడ్‌లోర్ ఏరియల్‌ను ఉపయోగించండి.
ధర: రూ 12-95 (పన్నులు అదనం)

మీరు మీ ఫిలిప్స్ డీలరును నమ్మవచ్చును

రకరకాల 'లోలైన్' ఫిలిప్స్ రేడియోలలో మీ అవసరానికి తగిన మోడలు కొనుక్కోవడానికి మీ ఫిలిప్స్ డీలరును సంప్రదించండి. అనుమతిపొందిన ప్రతి ఫిలిప్స్ డీలరువద్ద, ఫ్యాక్టరీలో శిక్షణపొందిన ఇంజనీర్లు ఉంటారు. అసలైన ఫిలిప్స్ సరుకులు దొరుకుతాయి.

PHILIPS

ఫిలిప్స్ రేడియో

లక్షలాది ప్రజలు ప్రయత్నించి, పరీక్షించి, విశ్వసించినది

*అన్ని ధరలలోనూ ఎక్సైజ్ సుంకం కూడుకునివుంది (ఇతర పన్నులు అదనం)



గుజరాత్ నూనెశుద్ధి కర్మాగారం

ప్రథమ దశకు ప్రారంభోత్సవం

కోయలీలోని నూనె శుద్ధి కర్మాగారం మొదటి దశకు నిన్న ప్రారంభోత్సవం జరిగింది.

(రోహ్, అక్టోబరు 12:

సోవియట్ సహకారంతో, 30.21 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడుతున్న ఈ కర్మాగారం పరికరాలు నిర్మాణ వస్తువులతో అవసరాలు చేరడం గానే లభించాయి. ఈ కర్మాగారం సాలీనా 30 లక్షల టన్నుల నూనెను శుద్ధి చేస్తుంది.

మిగాయ, నాలుగు రోజులలో కీలక నాలులు, డీసెల్ నూనె, మోటారుస్పిరిటు మొదలైన శుద్ధి చేయబడిన నూనె ఉత్పత్తులు, బరోడా, పశ్చిమ ప్రాంతాలకు, జమ్మూ కాశ్మీరు, పంజాబ్, ఢిల్లీలకు 2,500 టన్నుల నూనె పంపాలని కర్మాగారం అంచనాలు గలుగుతుందని జనరల్ శాల్వానంద్ అన్నారు.

కీర్తిశేషులైన జవహర్‌లాల్ నెహ్రూ, 1963, మే నెలవ తేదీన ఈ కర్మాగారానికి శంకుస్థాపన చేశారు. 1966 నాటికి కర్మాగారం 30 లక్షల టన్నుల ఉత్పత్తి పరిమితిని సాధించ గలదని భావిస్తున్నారు.

ఈ కర్మాగారం నుంచి సరఫరా కాగలదని, కర్మాగారం అధికారి మేజర్ జనరల్ శాల్వానందన్ చెప్పారు.

12వ పథకానికి చెందిన అయిదుగురు కర్మాగార కార్మికులు, సంయుక్తంగా ఒక వాల్వును తిప్పి, కర్మాగారం మొదటి దశను ప్రారంభోత్సవం చేశారు.

రైల్వే టాంకు వాగన్లు అభ్యమైతే అక్టోబర్ 25 నుంచి, గుజరాత్, పంజాబ్, ఢిల్లీలకు 2,500 టన్నుల నూనె పంపాలని కర్మాగారం అంచనాలు గలుగుతుందని జనరల్ శాల్వానంద్ అన్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3, Editor: S. Sambhu Prasad
Phone: Vijayawada 2667, 2660